http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 22 సెప్టెంబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828




## టీటీడీకి స్వచ్ఛమైన ఆవు నెయ్యి అందిస్తాం

- టీటీడీకి పాల ఉత్పత్తులు అందించేందుకు రెడీ
- తెలంగాణ విజయ డెయిరీ
- టీటీడీ ఈవోకు లేఖ రాసిన తెలంగాణ అధికారి సబ్యసాచి ఘోష్
- నైవేద్యాల కోసం స్వచ్ఛమైన ఉత్పత్తుల సరఫరాకు సిద్ధమని వెల్లడి
- పాలు, పెరుగు ఉత్పత్తుల రంగంలో విజయ డెయిరీ ప్రసిద్ధి గాంచిందని వెల్లడి

హైదరాబాద్

టీటీడీకి పాల ఉత్పత్తులు అందజేయడానికి తెలంగాణ విజయ డైరీ సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి సబ్యసాచి ఘోష్ తెలిపారు. తెలంగాణ పశుసంవర్ధక శాఖకు చెందిన విజయ డైరీ సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీకి - మిగతా3లో

## జమిలీ ఎన్నికలకు అడ్డు పడతాం

- యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటులో ఏచూరి కీలక పాత్ర పోషించారు
- ఆయన జీవితం అంతా ప్రజల కోసమే అర్పించారు
- దేశంలో ప్రజాస్వామిక స్ఫూర్తి కొనసాగాలన్నారు
- జాతీయ రాజకీయాల్లో తెలుగువారు నమ్మిన సిద్ధాంతాల కోసం పోరాడే సమయంలో సీతారాం ఏచూరి లేకపోవడం బాధాకరం
- రాష్ట్రాల హక్కులను కాపాడాల్సిన ఇలాంటి సందర్భంలో ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు



హైదరాబాద్

అఖిల భారత (ఓ) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) ఈనెల 12 ఢిల్లీ ఎయిమ్స్ లో చికిత్స పొందుతూ కన్నుమూసిన విషయం తెలిసిందే. నేడు హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఆయన సంస్మరణ సభ నిర్వహించగా.. సీఎం రేవంత్ రెడ్డి హాజరై.. ఏచూరి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఏచూరి రాసిన కాస్ట్ అండ్ క్లాసు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటులో ఏచూరి కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన జీవితం అంతా ప్రజల కోసమే అర్పించారని కొనియాడారు. - మిగతా3లో



## వన్ నేషన్ - వన్ ఎలక్షన్ ప్రతిపాదన ప్రమాదకరమైనది

- భారతదేశానికి ఇది అవసరం లేదు
- భవిష్యత్తులో కూడా దీని అవసరం ఉండదు’
- ఏకకాలంలో ఎన్నిలు జరిగితే అది నియంతృత్వానికి, వాక్ స్వాతంత్ర్యానికి, ఒకే నాయకుడి ఆధిపత్యానికి దారి తీసేది
- జమిలి ఎన్నికలపై ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం వ్యవస్థాపకుడు కమల్ హాసన్

## ఢిల్లీ సీఎంగా అతిశీ ప్రమాణ స్వీకారం



- సీఎంగా ప్రమాణం చేయిచిన లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా
- ప్రమాణ స్వీకారానికి హాజరైన కేజ్రీవాల్
- కల్కాజీ నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న అతిశీ
- ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ కావడం తెలిసిందే

## గాంధీ కుటుంబం అంటేనే త్యాగాలకు ప్రతీక

- దేశం కోసం తమ ప్రాణాలనే పణంగా పెట్టిన కుటుంబ నేపథ్యం కలిగిన పార్టీ చరిత్ర తమది
- మోడీ వ్యాఖ్యలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కౌంటర్
- ప్రధాని మోదీ విద్వేషపూరితంగా వ్యవహరిస్తున్నారు
- దేశ సమగ్రత, సమైక్యతకు పాటుపడే పార్టీ కాంగ్రెస్
- ఓట్ల కోసం, సీట్ల కోసం దేశ సమగ్రతను సర్వనాశనం చేస్తోంది బీజేపీయే



హైదరాబాద్

ప్రజాస్వామ్య మనుగడకోసం ప్రశ్నించేవారిని దేశద్రోహులుగా, అర్బన్ నక్సల్స్ గా బీజేపీ ముద్రిస్తున్నదని.. ప్రధాని నోటి వెంట తుక్డే గ్యాంగ్ అనే వ్యాఖ్యలు తీవ్ర విచారకరం అన్నారు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఇవి ప్రధాని స్థాయిలో మాట్లాడే మాటలు కావు. ఆయన స్థాయిని దిగజార్చే మాటలు అని భట్టి విక్రమార్క ప్రధాని మోదీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం భట్టి విక్రమార్క ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల ప్రధాని మోదీ మహారాష్ట్రలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీని నడిపిస్తోంది అర్బన్ నక్సల్స్ అని.. తుక్డే తుక్డే గ్యాంగ్ అంటూ పరుష పదజాలంతో కామెంట్స్ చేశారు. - మిగతా3లో



## సామాన్య ప్రజలు సంతోషపడేలా పని చేయాలి

- రెవెన్యూ వ్యవస్థలో మార్పు రావాలి
- ప్రభుత్వ భూములను పరిరక్షించాలి
- ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారి
- రెవెన్యూ సంఘాల సమావేశంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి

హైదరాబాద్

ప్రజాపాలనలో ప్రజలు కేంద్ర బిందువుగా తమ ప్రభుత్వ నిర్ణయాలు, ఆలోచనలు ఉంటాయని వాటిని దృష్టిలో పెట్టుకుని సామాన్య ప్రజలు సంతోషపడేలా రెవెన్యూ శాఖలోని అధికారులు, సిబ్బంది సమిష్టిగా చిత్తశుద్ధితో పని చేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. రెవెన్యూ శాఖలోని ఐదు సంఘాలతో శనివారం నాడు సచివాలయంలో మంత్రిగారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ “మీ పని తీరు మరింత మెరుగు పడాలి. గతంలో పని చేసిన విధానం వేరు, ఇప్పుడు వేరు. ఏమైనా ఉంటే పాత వాసనలు పక్కకు పెట్టండి. నిజాయితీ, నిబద్ధతతో పారదర్శకంగా పనిచేయండి. - మిగతా3లో



## రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు!

- ఎఫ్ఐఆర్ నమోదు చేసిన బెంగళూరులోని హైగ్రౌండ్ పోలీసులు
- రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఆందోళన కలిగించాయన్న అమిత్ మాలవీయ
- రిజర్వేషన్లు తొలగించే కుట్రలో రాహుల్ గాంధీ ఎన్నటికీ విజయం సాధించలేరన్న అమిత్
- కొన్ని అంశాలపై భారత్‌లో ఘర్షణలు జరుగుతున్నాయి
- ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యత దక్కడం లేదన్నారు రాహుల్

## సీఎం రేవంత్ భారీ కుంభకోణం

- రేవంత్ రెడ్డి చేసిన 8,888 కోట్ల భారీ కుంభకోణాన్ని బయటపెట్టిన కేటీఆర్
- ఈ కుంభకోణంపై విచారణ జరిపిస్తే రేవంత్ రెడ్డి సీఎం పదవి పోతుంది
- ముఖ్యమంత్రి బావమరిది సూదిని సృజన్ రెడ్డి కంపెనీకి అర్హతలు లేకున్నా వేలకోట్ల రూపాయలు పనులను కట్టబెట్టారని ఆరోపణలు
- ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీని పిలిపించి బెదిరించి.. ఆ కంపెనీ పేరుతో టెండర్లను కట్టబెట్టారు
- ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా ఈ భారీ అవినీతికి తెరలేపారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు




హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ కుంభకోణానికి పాల్పడ్డారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ స్కాం రూ. 8,888 కోట్లు ఉంటుందని సంచలన ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణంపై విచారణ జరిపిస్తే రేవంత్ రెడ్డి సీఎం పదవి పోతుందని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి అవినీతి కుటుంబ కథాచిత్రం నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి చేసిన 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం గురించి సాక్ష్యాలతో సహా బయటపెట్టారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే.. ఫిబ్రవరి మొదటి వారంలో 8,888 కోట్ల రూపాయల భారీ అవినీతికి సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని కేటీఆర్ విమర్శించారు. తాను బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా రేవంత్ రెడ్డి ఈ కుంభకోణాన్ని చేశారని - మిగతా3లో



## 28న హైదరాబాద్‌కు రాష్ట్రపతి

- రాష్ట్రపతి ఉదయం నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవానికి హాజరవుతారు
- అనంతరం అదే రోజు సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్‌ను రాష్ట్రపతి ముర్ము ప్రారంభిస్తారు
- రాష్ట్రపతి పర్యటన సందర్భంగా శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు

# ఢిల్లీ సీఎంగా అతిశీ ప్రమాణ స్వీకారం

**ఢిల్లీ** నూతన ముఖ్యమంత్రిగా ఆప్ నేత అతిశీ ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం సాయంత్రం ఢిల్లీలోని రాజ్ నివాస్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా.. అతిశీ చేత ప్రమాణం చేయించారు. కాగా, అతిశీ ప్రస్తుతం ఆర్థిక, విద్య, పీడబ్ల్యూడీ, రెవెన్యూ సహా పలు కీలక శాఖలకు మంత్రిగా వ్యవహరిస్తున్నారు. అతిశీతో పాటు గోపాల్ రాయ్, కైలాశ్ గెహ్లోట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్, ముకేశ్ అహ్లావత్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇందులో ముకేశ్ అహ్లావత్ దళిత ఎమ్మెల్యే కాగా, తొలిసారి మంత్రిగా ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, అతిశీ తల్లిదండ్రులు, ఆప్ ఎమ్మెల్యేలు, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఢిల్లీ మద్యం విధానం కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ ఇటీవల బెయిల్‌పై విడుదలైన సందర్భంగా సీఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ ప్రజలు తాను నిజాయితీపరుడినని సర్టిఫికెట్ ఇచ్చేవరకూ సీఎం పదవిని చేపట్టబోనని ఆయన ప్రతినబూనారు. ఈ మేరకు కేజ్రీవాల్ తన పదవికి



రాజీనామా చేశారు. తన మంత్రివర్గ సహచరులతో కలిసి మంగళవారం మధ్యాహ్నం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలుసుకున్న కేజ్రీవాల్ తన రాజీనామా పత్రాన్ని అందించారు. కేజ్రీవాల్ స్థానంలో ఢిల్లీ తదుపరి ముఖ్యమంత్రిగా ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు అతిశీని పార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

**మూడో మహిళా సీఎం**

ఢిల్లీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన అతిశీ అరుదైన రికార్డులను సొంతం చేసుకున్నారు. కాంగ్రెస్‌కు చెందిన షీలాదీక్షిత్, బీజేపీకి చెందిన సుష్మా స్వరాజ్ తరువాత ఢిల్లీకి మూడో మహిళా సీఎంగా అతిశీ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం దేశంలో మమతా బెనర్జీ ఒక్కరే మహిళా సీఎం కాగా, రెండో సీఎంగా అతిశీ నిలిచారు. అంతేకాదు, ఢిల్లీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన అతి పిన్న వయస్కురాలు (43)గా కూడా అతిశీ నిలిచారు.

**అత్యధిక శాఖలు ఆమె చేతిలోనే**

సలహాదారు పదవి నుంచి మంత్రి స్థాయికి ఎదిగిన అతిశీ అతి చిన్న వయసులోనే అత్యధిక శాఖలు నిర్వహించిన మహిళగా ఖ్యాతి పొందారు. ఆప్ వ్యవస్థాపక సభ్యులలో ఒకరిగా పార్టీ విధానాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. 2013లో ఆప్‌లో చేరిన అతిశీ అదే ఏడాది పార్టీ ప్రణాళిక ముసాయిదా కమిటీలో సభ్యురాలిగా ఉన్నారు. 2020లో కల్కాజీ నుంచి గెలుపొందారు. గత ఏడాది ఫిబ్రవరిలో డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా అరెస్టయిన సంక్షోభ పరిస్థితుల్లో ఆమె మంత్రి పదవిని చేపట్టారు. అత్యంత కీలకమైన మంత్రిత్వ శాఖలను చేపట్టిన అతిశీ.. సీఎం జైలుకెళ్లినప్పుడు అటు ప్రభుత్వాన్ని, ఇటు పార్టీని ఏకతాటిపై నిలిచారు.

# వన్ నేషన్ - వన్ ఎలక్షన్ ప్రతిపాదన ప్రమాదకరమైనది

'ఒకే దేశం – ఒకే ఎన్నిక'పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. అయితే ఈ విధానంపై పలువురు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా జమిలి ఎన్నికలపై ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం వ్యవస్థాపకుడు కమల్ హాసన్ స్పందించారు. 'వన్ నేషన్– వన్ ఎలక్షన్' ప్రతిపాదన ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. 'వన్ నేషన్ – వన్ ఎలక్షన్ ప్రతిపాదన ప్రమాదకరమైనది, లోపభూయిష్టమైనది. దాని మచ్చలు కొన్ని దేశాల్లో ఇప్పటికీ ఉన్నాయి. అందువల్ల భారతదేశానికి ఇది అవసరం లేదు. భవిష్యత్తులో కూడా దీని అవసరం ఉండదు' అని కమల్ పేర్కొన్నారు. ఏకకాలంలో ఎన్నిలు జరిగితే అది నియంతృత్వానికి, వాక్ స్వాతంత్ర్యానికి, ఒకే నాయకుడి ఆధిపత్యానికి దారి తీసేదని కమల్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

**జమిలికి జై.. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే బిల్లు**

కాగా, 'ఒకే దేశం – ఒకే ఎన్నిక'పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ప్రధాని



నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం వన్ నేషన్ – వన్ ఎలక్షన్‌కు పచ్చజెండా ఊపింది. త్వరలో జరుగనున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఇందుకు సంబంధించిన బిల్‌ను కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నది.

తొలివిడతగా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ఉన్నతస్థాయి కమిటీ సిఫార్సు చేసింది. కమిటీ సిఫారసుల అమలును పరిశీలించేందుకు ప్రత్యేకంగా ఇంప్లిమెంటేషన్ గ్రూప్‌ని సైతం ఏర్పాటు చేయాలని కమిటీ ప్రతిపాదించింది. అయితే, ఏకకాలంలో దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించడం ద్వారా వనరులు ఆదా అవుతాయని కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది. అభివృద్ధి, సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహించనున్నది. రాష్ట్ర ఎన్నికల అధికారులతో సంప్రదింపులు జరిపి ఎన్నికల సంఘం ఏకరూప ఓటరు, ఓటరు గుర్తింపు కార్డును సిద్ధం చేయాలని కమిటీ సిఫారసు చేసింది. ప్రస్తుతం భారత ఎన్నికల సంఘం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను మాత్రమే నిర్వహిస్తుంది.

మున్సిపాలిటీలు, పంచాయతీలకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ బాధ్యతను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తుంది. అయితే, కమిటీ 18వ రాజ్యాంగ సవరణలను సిఫారు చేసిందని.. వీటిలో చాలా వరకు రాష్ట్రాల అసెంబ్లీల మద్దతు అవసరం లేదని పేర్కొంది. అయితే, వీటికి కొన్ని రాజ్యాంగ సవరణ బిల్లులు అవసరం, వీటిని పార్లమెంట్ ఆమోదించాల్సి ఉంటుంది. ఒకే ఓటరు జాబితా.. ఒకే ఓటరు.. ఒకే గుర్తింపు కార్డుకు సంబంధించి ప్రతిపాదిత మార్పుల్లో కొన్నింటికి కనీసం సగం రాష్ట్రాల నుంచి మద్దతు అవసరం. దీంతో పాటు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణపై లా కమిషన్ తన నివేదికను కూడా త్వరలో విడుదల చేసే అవకాశం ఉన్నది. సమాచారం ప్రకారం.. లా కమిషన్ 2029 నుంచి లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటు మున్సిపాలిటీలు, పంచాయతీ వంటి స్థానిక సంస్థలను ఏకకాలంలో నిర్వహించాలని సిఫారసు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.

# కలకలం రేపుతున్న వాకీటాకీల పేలుళ్లు

**కేరళ, లెబనాన్‌లో మూలాలు**

**న్యూఢిల్లీ :** లెబనాన్‌లో ఏకకాలంలో పేజర్లు పేలి 12 మంది మృతి చెందగా, వేల సంఖ్యలో తీవ్రగాయాలుపాలైన ఘటన ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ పేలుళ్ల వెనుక ఇజ్రాయిల్ దేశ నిఘా సంస్థ 'మొస్సాద్' హస్తం ఉందని లెబనాన్ ఆరోపిస్తోంది. పేజర్లు పేలిన ఘటన నుంచి ఇంకా తేరుకోక ముందే వాకీటాకీలు సైతం ఏకకాలంలో పేలి ఆ దేశాన్ని మరింత దెబ్బతీశాయి. ముఖ్యంగా ఆ దేశం కేంద్రంగా పనిచేస్తున్న 'హెజ్బొల్లా' గ్రూపు ఈ వరుస దాడులతో ఖంగుతిన్నది. ఇజ్రాయిల్ ? లెబనాన్ (హెజ్బొల్లా) మధ్య యుద్ధం జరుగుతున్న ఈ సమయంలో ఈ చర్యలో నీతి, న్యాయం, ధర్మం సంగతి పక్కనపెడితే.. ఈ తరహాలో శత్రువులను దెబ్బతీయడం ప్రపంచంలో మొదటిసారిగా చోటుచేసుకుంది ఇజ్రాయిల్ ప్రజలు తమ పండుగ వేడుకల్లో మునిగి తేలుతున్న సమయంలో గాజా నుంచి 'హమాస్' ఉగ్రవాదులు విరుచుకుపడి సృష్టించిన మారణహోమం యావత్ ప్రపంచం చూసింది. దీనికి ప్రతీకారంగా ఇజ్రాయిల్ చేపట్టిన కౌంటర్ ఆపరేషన్స్ అంతకు మించిన మారణహోమాన్ని సృష్టించాయి. గాజాలోని 'హమాస్' సంస్థకు భావసారూప్యత కల్గిన ఉగ్రవాద, వేర్పాటువాద సంస్థలతో సన్నిహిత సంబంధాలున్నాయి. హమాస్ తరహాలోనే లెబనాన్‌లో కూడా సాయుధ ఇస్లామిక్ గ్రూపు 'హెజ్బొల్లా' పనిచేస్తోంది. ఈ సంస్థకు ఉన్న సైనిక సంపత్తి ఒక చిన్న దేశం సైన్యంతో సమానం. ఇప్పుడు ఈ సంస్థ కూడా ఇజ్రాయిల్‌పై ఆయుధాలు ఎక్కుపెట్టింది. వరుసగా మిస్సైళ్లతో దాడులకు తెగబడింది. ఇజ్రాయిల్ రక్షణ కవచం అనేక మిస్సైళ్లను మధ్యలో ఆకాశంలోనే ధ్వంసం చేసినప్పటికీ.. కొన్ని నేలను చేరి విధ్వంసం సృష్టించాయి. అందులో ఫుట్‌బాల్ మైదానంలో మిస్సైల్ సృష్టించిన విధ్వంసంలో యువత, పసిపిల్లలు కూడా చనిపోయారు. ఈ ఘటన ఇజ్రాయిల్‌ను మరింత కోపోద్రిక్తం చేసింది. ఆ పర్యవసానమే లెబనాన్‌లో జరిగిన పేజర్, వాకీ–టాకీ పేలుళ్లు.లెబనాన్‌తో పొంచి ఉన్న ముప్పు నేపథ్యంలో ఇజ్రాయిల్ ఆ దేశ సాయుధ హెజ్బొల్లా గ్రూపు కార్యాకలాపాలపై తమ నిఘా కొనసాగించింది. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన నిఘా సంస్థల్లో ఒకటిగా పేరుగాంచిన ఇజ్రాయిల్ నిఘా విభాగం 'మొస్సాద్', హెజ్బొల్లా కార్యకలాపాలను పసిగడుతూ కౌంటర్ ఆపరేషన్లు చేపడుతూ వచ్చింది. పెగాసస్ వంటి అత్యంత శక్తివంతమైన నిఘా సాఫ్ట్‌వేర్ రూపకర్తలైన ఇజ్రాయిలీ దేశస్థులు సెల్‌ఫోన్లు, ఆధునిక కమ్యూనికేషన్ పరికరాలను ఉపయోగించడం తమ కదలికలను పసిగడుతున్నారని 'హెజ్బొల్లా' భావించింది. అందుకే కాలం చెల్లిన కమ్యూనికేషన్ వ్యవస్థ 'పేజర్' సేవలను మళ్లీ వినియోగంలోకి తీసుకొచ్చింది. సెల్‌ఫోన్లు రాకముందు పేజర్ల ద్వారా సమాచారం ఇచ్చిపుచ్చుకునేవారు. వాటిని ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడా వినియోగించడం లేదు. కంట్రోల్ సెంటర్ నుంచి ఇచ్చే సందేశం పేజర్లకు చేరుతుంది. తద్వారా మొస్సాద్ కళ్లుగప్పి తమ కార్యాకలాపాలను కొనసాగించవచ్చని హెజ్బొల్లా భావించింది. అయితే ఈ



విషయం తెలుసుకున్న మొస్సాద్, వారికి సరఫరా చేసే పేజర్లను మధ్యలోనే తమ చేతుల్లోకి తీసుకుని, ప్రతి పేజర్‌లో అత్యాధునిక పేలుడు పదార్థంను అమర్చింది. ప్రతి పేజర్లో బ్యాటరీకి ఆనుకుని అమర్చిన 3 గ్రాముల ఖఖౌ ఇంత విధ్వంసాన్ని సృష్టించింది.ఏకకాలంలో పేలిన పేజర్లు 'గోల్డ్ అపోలో' సంస్థకు చెందిన ఒఖీ–924 మోడల్ పేజర్లు. గోల్డ్ అపోలో సంస్థ తైవాన్ దేశానికి చెందినది. అయితే తమ ట్రేడ్‌మార్క్ లైసెన్సును ఉపయోగించుకునే అవకాశాన్ని హంగేరీ రాజధాని బుడాపెస్ట్ కేంద్రంగా పనిచేస్తున్న బీఏసీ కన్సల్టింగ్ కేఎఫ్టీ సంస్థకు ఇచ్చింది. ఆ సంస్థే ఒఖీ–924 మోడల్ పేజర్లను తయారు చేసింది. వాటిని బల్గేరియా రాజధాని సోఫియా కేంద్రంగా పనిచేస్తున్న 'నోర్టా గ్లోబల్' సంస్థ సరఫరా చేసిందని కథనాలు వచ్చాయి. 2022లో ఈ సంస్థ రిజిస్టర్ చేసుకుంది. దీనిపై బల్గేరియా దర్యాప్తు సంస్థలు దృష్టి సారించాయ. లెబనాన్‌లో పేలిన పేజర్ల తయారీ, ఎగుమతిలో తమ దేశానికి ఎలాంటి సంబంధం లేదని ఆ దేశం ప్రకటించింది. అయితే నోర్టా గ్లోబల్ సంస్థ పాత్రపై దర్యాప్తు చేస్తున్నామని తెలియజేసింది.ఈ మొత్తం వ్యవహారంలో కేరళ వ్యక్తి పాత్ర ఏముంది అన్న సందేహం తలెత్తవచ్చు. బల్గేరియా రాజధాని సోఫియాలో నోర్టా గ్లోబల్ పేరుతో సంస్థను ఏర్పాటు చేసిన వ్యక్తి కేరళలోని వాయనాడ్‌కు చెందిన రిన్సన్ జోస్. లెబనాన్‌కు సరఫరా చేసిన పేజర్లలో పేలుడు పదార్థాలతో పాటు బ్యాటరీని వెడెక్కించేలా మాల్‌వేర్, స్పైవేర్ అప్‌లోడ్ చేసినట్టు ఆరోపణలున్నాయి. ఆ క్రమంలోనే ఏకకాలంలో అన్ని పేజర్లను పేల్చడం సాధ్యపడిందన్న విశ్లేషణలు జరుగుతున్నాయి. అసలు ఇదంతా ఎలా జరిగిందన్నది దర్యాప్తు సంస్థలు తేల్చుతాయి. అయితే లెబనాన్‌కు చేరిన పేజర్లను సరఫరా చేసిన సంస్థ అధిపతి కేరళ వాసి అన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం నార్వే పౌరసత్వం తీసుకుని ఆ దేశంలోనే స్థిరపడ్డ రిన్సన్ జోస్ గురించి అటు నార్వే, ఇటు బల్గేరియా దర్యాప్తు సంస్థలు ఆరా తీస్తున్నాయి. నోర్టా గ్లోబల్ సంస్థ తమ కన్సల్టింగ్ కార్యాకలాపాల ద్వారా యూరప్ బయట గత ఏడాది 725,000 డాలర్ల ఆదాయం సమకూర్చినట్టు పేర్కొంది.రిన్సన్ జోస్ ఉన్నత చదువుల కోసం కేరళను వీడి నార్వే వెళ్లినట్టు తెలిసింది. చదువు పూర్తయ్యాక కొంత కాలం యూకే రాజధాని లండన్‌లో ఉద్యోగం చేసిన జోస్, మళ్లీ తిరిగి నార్వే రాజధాని ఓస్లోకి వెళ్లిపోయాడు. నార్వే ప్రెస్ గ్రూప్ ఆఔ మీడియాలో డిజిటల్ కస్టమర్ సపోర్ట్‌గా ఐదేళ్ల పాటు పనిచేశారు. నార్వేలోనే పెళ్లి చేసుకుని అక్కడే స్థిరపడ్డాడు. జోస్ కవల సోదరుడు లండన్‌లో ఉంటున్నాడు. అయితే పేజర్ల పేలుడు ఘటన తర్వాత నుంచి జోస్ ఎవరికీ అందుబాటులో లేకుండా అజ్ఞాతంలోకి వెళ్లినట్టు తెలిసింది. తన సోదరుడు ముక్కుసూటి మనిషి అని, ఎలాంటి తప్పులు చేయడని, బహుశా ఎవరైనా ట్రాప్ చేసి ఉంటారని కవల సోదురుడు అభిప్రాయపడ్డాడు. మొత్తంగా కేరళలో పుట్టి నార్వేలో సెటిలైన రిన్సన్ జోస్ ఇప్పుడు లెబనాన్‌కు మోస్ట్ వాంటెడ్‌గా మారాడు.

## రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు!



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇటీవలే అమెరికా పర్యటనలో ఒక వర్గానికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలకు గానూ కర్ణాటకలోని బీజేపీ నేతలు రాహుల్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నేతల ఫిర్యాదు మేరకు రాహుల్‌పై బెంగళూరులోని హై గ్రౌండ్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కాగా, ఈ నెల ఆరంభంలో రాహుల్ గాంధీ అమెరికా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా ప్రవాస భారతీయులతో ఆయన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్, ప్రధాని మోదీ, బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఇదే సమయంలో వాషింగ్టన్‌లోని జార్జ్‌టౌన్ యూనివర్సిటీ విద్యార్థులతో ఆయన మాట్లాడారు. భారత్‌లో మత స్వేచ్ఛ గురించి ప్రస్తావించారు. కొన్ని అంశాలపై భారత్‌లో ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదన్నారు. 'దేశంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీల జనాభా 90 శాతం ఉంది. కానీ దేశంలోని మొదటి 200 వ్యాపారుల్లో, అత్యున్నత న్యాయస్థానాల్లో, మీడియాలో వీరి భాగస్వామ్యం దాదాపు శూన్యం. కేంద్ర ప్రభుత్వంలో 78 మంది కార్యదర్శులు ఉంటే వీరిలో ఒకే ఒక్క గిరిజనుడు, ముగ్గురు దళితులు, ముగ్గురు ఓబీసీలు, ఒక్క మైనారిటీ మాత్రమే ఉన్నారు. కులగణన ద్వారానే దేశంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల స్థితిగతులు తెలుస్తాయి' అని రాహుల్ అన్నారు. అందరికీ సమానమైన అవకాశాలు ఉన్నప్పుడు రిజర్వేషన్లు రద్దు చేయడం గురించి ఆలోచిస్తామని, ఇప్పుడు భారత్‌లో అందరికీ సమాన అవకాశాలు లేవని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

కొన్ని అంశాలపై భారత్‌లో ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యత దక్కడం లేదన్నారు. దేశంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు, మైనార్టీల జనాభా 90 శాతం ఉందని, కానీ దేశంలోని మొదటి 200 వ్యాపారుల్లో, అత్యున్నత న్యాయస్థానాల్లో, మీడియాలో వీరి భాగస్వామ్యం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వంలో 78 మంది కార్యదర్శులు ఉంటే వీరిలో ఒకే ఒక్క గిరిజనుడు, ముగ్గురు దళితులు, ముగ్గురు ఓబీసీలు, ఒక్క మైనార్టీ మాత్రమే ఉన్నారని తెలిపారు. కులగణన ద్వారానే దేశంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల స్థితిగతులు తెలుస్తాయన్నారు. అందరికీ సమానమైన అవకాశాలు ఉన్నప్పుడు రిజర్వేషన్లు రద్దు చేయడం గురించి ఆలోచిస్తామని వ్యాఖ్యానించారు. అయితే ఇప్పుడు భారత్‌లో అందరికీ సమాన అవకాశాలు లేవన్నారు.

## 28న హైదరాబాద్‌కు రాష్ట్రపతి



**హైదరాబాద్ :** సెప్టెంబర్ 28వ తేదీన తెలంగాణలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన ఖరారు అయ్యింది. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులతో సమావేశమై సమీక్షించారు. రాష్ట్రానికి తన ఒకరోజు పర్యటన సందర్భంగా తీసుకోవాలని చర్యలపై చర్చించారు, రాష్ట్రపతి ఉదయం నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవానికి హాజరవుతారు. అనంతరం అదే రోజు సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్‌ను రాష్ట్రపతి ముర్ము ప్రారంభిస్తారు.రాష్ట్రపతి పర్యటన సందర్భంగా శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను కోరారు. అదేవిధంగా, విమానాశ్రయం, రాష్ట్రపతి నిలయం, అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక పరికరాలు ఏర్పాట్లు చేయాలని సూచించారు.రాష్ట్రపతి కార్యాలయ అవసరాలకు అనుగుణంగా సహాయక సిబ్బందితో పాటు మహిళా వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని సీఎస్ శాంతి కుమారి ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. అదేవిధంగా, రాష్ట్రపతి కాన్వాయ్ ఉపయోగించాల్సిన రోడ్ల మరమ్మతులను కంటోన్మెంట్ బోర్డు, ఉఊఓఅ అధికారులతో సమన్వయంతో చేపట్టాలని ఖీఢః శాఖకు ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో పాములు పట్టేవారిని అందుబాటులో ఉంచాలని, అలాగే రాష్ట్రపతి నిలయం పరిసర ప్రాంతాల్లో కోతుల బెడద, తేనెటీగలు వంటి వాటి నివారణకు ప్రత్యేక బృందాలను జీహెచ్ఎంసీ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అటవీ శాఖను ఆదేశించారు.రాష్ట్రపతి సందర్శనకు వెళ్లే అన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, డీజీ ఫైర్ సర్వీసెస్ నాగిరెడ్డి, గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తదితర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డూ వివాదం..

## స్పందించిన ఆచార్య సత్యేంద్రే దాస్



**అయోధ్య :** గత జగన్ ప్రభుత్వ హయాంలో తిరుపతి లడ్డూ తయారీలో జంతువుల అవశేషాలను నుంచి తీసిన కొవ్వును వినియోగించారంటూ ఎన్‌డీడీబీ నివేదిక సైతం స్పష్టం చేసింది. దీంతో తిరుపతి లడ్డూ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. అలాంటి వేళ.. ఈ అంశంపై అయోధ్య రామమందిరం ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్రే దాస్ శనివారం స్పందించారు. ఈ ఘటనపై విచారణ జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఏడాది జనవరి 22వ తేదీన అయోధ్యలో బాలా రాముడి ప్రాణ ప్రతిష్ట జరిగిందన్నారు. ఆ సమయంలో దాదాపు లక్ష తిరుపతి లడ్డులను తిరుమల తిరుపతి దేవస్థానం అయోధ్యకు పంపిందన్నారు. రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి తరలి వచ్చిన భక్తులకు ఈ తిరుపతి లడ్డూలను ప్రసాదంగా పంచినట్లు తెలిపారు. ఈ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి వచ్చిన భక్తులకు తాము మాత్రం యాలుకల గింజలు పంపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీతోపాటు వేలాది మంది ప్రముఖుల సైతం హాజరయ్యారని పేర్కొన్నారు. మరోవైపు లడ్డూ వ్యవహారంపై కేంద్రం సైతం స్పందించింది. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా.. స్వయంగా ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకు ఫోన్ చేసి.. ఈ అంశంపై ఆరా తీశారు. తమకు నివేదిక అందజేయాలని ఈ సందర్భంగా చంద్రబాబుకు కేంద్ర మంత్రి జేపీ నడ్డా సూచించిన విషయం విధితమే.

## పూరి జగన్నాథ్ రత్నభండార్‌లో రెండో సర్వే షురూ..

పూరి: ఒడిశాలోని పూరిలో ఉన్న జగన్నాథ ఆలయ రత్నభండార్ ను ఇవాళ మళ్లీ తెరిచారు. రెండోసారి టెక్నికల్ సర్వే నిర్వహిస్తున్నారు. పురావాస్తు శాఖ ఆధ్వర్యంలో రత్నభండార్‌ను ఓపెన్ చేశారు. ఇవాళ మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఆరు వరకు.. ఆలయంలో దర్శనాలు నిలిపివేసినట్లు శ్రీ జగన్నాథ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ పేర్కొన్నది. మూడు రోజులు పాటు రత్నభండార్‌లో ఉన్న సంపద కోసం అన్వేషించనున్నారు. సర్వే సమయంలో ఆలయ ప్రధాన గేట్లను మూసివేయనున్నట్లు ఎస్జేటీఏ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అరబింద పాండే తెలిపారు. భక్తులు సహకరించాలని ఆయన తన విజ్ఞాపనలో కోరారు. రత్నభండార్ ఇన్వెంటరీ కమిటీ చైర్మెన్ జస్టిస్ బిశ్వనాథ్ రథ్ కూడా సర్వేలో పాల్గొన్నారు. సెప్టెంబర్ 21, 22, 23 తేదీల్లో ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సర్వే జరుగుతుందని, ఒకవేళ రత్నభండార్‌లో ఏదైనా రహస్య చాంబర్ కానీ, టన్నెల్ కానీ ఉందో అన్న కోణంలో సర్వే జరగనున్నట్లు చెప్పారు. దీని కోసం అత్యాధునిక రేడార్‌ను కూడా తీసుకువచ్చారు. సెప్టెంబర్ 18వ తేదీన తొలి సర్వే జరిగింది. దాంట్లో 17 మంది సభ్యులు ఉన్న ఏఎస్ఐ బృందం.. ప్రాథమిక ఇన్‌స్పెక్షన్ చేపట్టింది. హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్, ఎన్జీఆర్ఐలకు చెందిన నిపుణులు ఆ బృందంలో ఉన్నారు.

# సీఎం రేవంత్ భారీ కుంభకోణం

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. ఈ భారీ కుంభకోణంతో రేవంత్ రెడ్డి పదవీ కోల్పోయే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి బావమరిది సూదిని సృజన్ రెడ్డి కంపెనీకి అర్హతలు లేకపోయినా వేల కోట్ల రూపాయల పనులను కట్టబెట్టారని విమర్శించారు. ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీని పిలిపించి బెదిరించి, ఆ కంపెనీ పేరుతో టెండర్లను కట్టబెట్టారని తెలిపారు.

పేరుకే ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ అయినా రేవంత్ రెడ్డి బావమరిది కోసం ఈ టెండర్లను కట్టబెట్టారని కేటీఆర్ అన్నారు. ఇందులో టెండర్ దక్కించుకున్న ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీతో రేవంత్ రెడ్డి బావమరిది జాయింట్ వెంచర్ పేరుతో డ్రామాకు తెరలేపారని తెలిపారు. 1,137 కోట్ల రూపాయల కాంట్రాక్టు గెలుచుకున్న తర్వాత ఆ కంపెనీ 20 శాతం పని చేస్తుందని, రేవంత్ రెడ్డి బావమరిది 80 శాతం వెయ్యి కోట్ల పని చేస్తుందని అంటున్నారని పేర్కొన్నారు. ఐహెచ్‌పీ అనే కంపెనీ ఈ మేరకు సెబీకి సమాచారం ఇచ్చిందని అన్నారు. ఈ కంపెనీని శిఖండి సంస్థగా అడ్డుపెట్టుకొని అనుముల రేవంత్ రెడ్డి, సూదిని సృజన్ రెడ్డి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్వయంగా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ఈ కాంట్రాక్టులు కట్టబెట్టారని అన్నారు.

ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా ఈ భారీ అవినీతికి తెరలేపారని కేటీఆర్ అన్నారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ చట్టం, అవినీతి నిరోధక చట్టం 7, 11, 13 నిబంధనల మేరకు రేవంత్ రెడ్డి విచారణను ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పదవి కోల్పోతారని అన్నారు. తన కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరిస్తే, ఆశ్రితపక్షపాతం చూపిస్తే ఈ చట్టం ప్రకారం శిక్షార్హులేనని స్పష్టం చేశారు. ఇవే చట్టాల కింద సోనియా గాంధీ తన పదవిని కోల్పోయిందని గుర్తుచేశారు. 2006లో సోనియా గాంధీ నేషనల్ అడ్వైజరీ కౌన్సిల్ చైర్‌పర్సన్‌గా పదవిలో ఉన్నందుకు ఈ చట్టం ప్రకారం తన పదవిని కోల్పోయిందని తెలిపారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప కూడా అక్రమ మైనింగ్ అనుమతులు తన



కుటుంబ సభ్యులకు ఇచ్చినందుకు తన పదవి కోల్పోయారని గుర్తుచేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి 2011లో అశోక్ చవన్ ఆదర్శ కుంభకోణంలో తన పదవి కోల్పోయారని అన్నారు.

బావమరిది కళ్లల్లో సంతోషం కోసం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. తన ఇంట్లో లంకె బిందెలు నింపుకోవడం కోసం అక్రమ టెండర్లకు ముఖ్యమంత్రి తెరలేపారని తెలిపారు. రేవంత్ రెడ్డి అమృత్ టెండర్లలో పిలిచిన 8,888 కోట్ల రూపాయల టెండర్ల వివరాలను ప్రభుత్వం బయటపెట్టడం లేదని అన్నారు. ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ స్టాక్ ఎక్స్చేంజీలకు సమాచారం ఇవ్వాల్సిన గత్యంతరం వలన ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డికి దక్కిన వందల కోట్ల రూపాయల టెండర్ బయటకు వచ్చిందని తెలిపారు. వీటికి సంబంధించిన ఒక్క జీవో కూడా ప్రభుత్వం వెబ్‌సైట్‌లో పెట్టడం లేదని అన్నారు. టెండర్ల తాలూకు పూర్తి సమాచారాన్ని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.

రేవంత్ రెడ్డి చేస్తున్న అనేక కుంభకోణాలకు సంబంధించిన వివరాలను ప్రజల ముందు వరుసగా ఉంచుతామని కేటీఆర్ తెలిపారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం, ఫోర్ బ్రదర్స్ సిటీ వంటి కుంభకోణాలను ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. బావమరిదికి అమృతం పంచుతూ తెలంగాణ ప్రజలకు విషాన్ని పంచుతున్న రేవంత్ రెడ్డిని ప్రజల ముందు ఎండగడతామని స్పష్టం చేశారు. సృజన్ రెడ్డి కంపెనీకి ఉన్న లాభం కేవలం రెండు కోట్లే కానీ.. వెయ్యికోట్ల పనులు చేస్తుందని అంటున్నారని తెలిపారు. పబ్లిక్ లిస్టెడ్ కంపెనీ అయిన ఐ.హెచ్.పీ కంపెనీ కేవలం 200 కోట్ల పనులు చేస్తుందంటున్నారని అన్నారు.

బావమరిది కంపెనీకి 1,100 కోట్ల పనులు ఇచ్చి జీవోలను వెబ్‌సైట్‌లో ఎందుకు పెట్టడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు కోట్ల కంపెనీకి వెయ్యి కోట్ల టెండర్ అప్పజెప్పి ఈ విషయాన్ని ఎందుకు రేవంత్ రెడ్డి దాస్తున్నారో చెప్పాలన్నారు. ఇందులో ముఖ్యమంత్రి ఒత్తిడి మేరకే ఈ టెండర్ల గోల్‌మాల్ జరిగిందని విమర్శించారు. ఈ రాష్ట్రంలో బయటకు సమాచారం రాని అక్రమాలు ఎన్నో ఉన్నాయని ఆరోపించారు. అమృత్ పథకం అనేది కేంద్ర ప్రభుత్వ పథకమని.. అందుకే ఈ టెండర్లలో జరిగిన అభివృద్ధి అక్రమాలపై నిన్న కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకు లేఖ రాశామని తెలిపారు. ఈ టెండర్లలో జరిగిన అక్రమాలను తేల్చాలని కోరామని అన్నారు. రాష్ట్రంలో బీజేపీకి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉన్న కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకంలో జరిగిన అవినీతిపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో బీజేపీ కుమ్మక్కు కాకపోతే పూర్తిస్థాయి ఎంక్వైరీకి కేంద్రం ఆదేశించాలని డిమాండ్ చేశారు. అమృత్ టెండర్లను వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ విషయంలో బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే కేంద్రం పరిధిలోని ఈ పథకంలో జరుగుతున్న అవినీతిపై వెంటనే విచారణకు ఆదేశించాలన్నారు. లేదంటే రేవంత్ రెడ్డికి, కేంద్రంలోని బీజేపీ నేతలకు అవినీతితో సంబంధం ఉందని అనుకోవాల్సి వస్తుందని చెప్పారు. ఈ విషయంలో స్పందించకపోతే మీ కుమ్మక్కు రాజకీయాలు అర్థమవుతాయని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ తనకు నచ్చిన విచారణ సంస్థతో ఈ అంశంలో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్యలో ప్రేమకథ నడుస్తుందని.. అందుకే బీజేపీ ఎంపీ రఘునందన్ రావు, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌లు ముఖ్యమంత్రి శుద్ధపూస అంటూ మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

# జమిలీ ఎన్నికలకు అడ్డు పడతాం

-మొదటిపేజీ తరువాయి

తాను పీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక రెండుసార్లు ఆయన్ను కలిసి మాట్లాడానని, ఆయన మాటలు జైపాల్ రెడ్డిని గుర్తుచేశాయని సీఎం తెలిపారు. సీతారాం ఏచూరి జైపాల్ రెడ్డి సమకాలీకుడు అని చెప్పారు.

యూపీఏ హయాంలో పేదలకు ఉపయోగపడే కీలక బిల్లులకు మద్దతు తెలపడంలో ఆయన క్రియాశీల పాత్ర పోషించారు. రాహుల్ గాంధీ ఆయన్ను మార్గనిర్దేశకుడిగా భావిస్తారు. జమిలి ఎన్నికల ముసుగులో దేశంలో ఆధిపత్యం చేలాయించాలన్న కుట్ర జరుగుతోంది.. జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని కబాలించాలనుకుంటున్న ఇలాంటి కీలక సమయంలో ఆయన లేకపోవడం దేశ రాజకీయాల్లో తీరని లోటని అన్నారు. రాష్ట్రాల హక్కులను కాపాడాల్సిన ఇలాంటి సందర్భంలో ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు. మనకు దిక్సూచీలా ఉండాల్సిన సమయంలో ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరం. సీతారాం ఏచూరి లాంటి వ్యక్తులు చాలా అరుదు. విద్యార్థి దశ నుంచి దేశ క్రియాశీల రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. ఆయన స్ఫూర్తితో జమిలి ఎన్నికల వ్యతిరేక పోరాటంలో ముందుకు వెళ్లాలి. రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి మాట్లాడితే ప్రధాని స్పందించకపోవడం వారి ఫాసిస్టు విధానాలకు నిదర్శనం.



అలాంటి భాషా ప్రయోగం చేసిన వారిని నియంత్రించకపోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు. సామాన్యుడికి విద్యను అందించాలన్నా, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు చేరేలా యూపీఏ ప్రభుత్వంలో సంస్కరణలు తీసుకురావడంలో సీతారాం ఏచూరి క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. అలాంటి వ్యక్తి.. బీజేపీ తీసుకొస్తున్న రాజ్యాంగ మార్పులు, సవరణలపై తన అభిప్రాయాన్ని నిరభ్యంతరంగా వ్యక్తం చేశారన్నారు. జమిలీ ఎన్నికల ముసుగులో బీజేపీ తమ ఆధిపత్యాన్ని చూపించుకోవడం కోసం చేస్తున్న ప్రయత్నాన్ని తిప్పికొట్టడంలో, ప్రభుత్వం విధానాలను ప్రశ్నించడంలో సీతారాం ఏచూరి లేకపోవడం దేశానికే తీరని లోటన్నారు. దేశంలో ప్రజాస్వామిక స్ఫూర్తి కొనసాగాలన్నారు. జాతీయ రాజకీయాల్లో తెలుగువారు నమ్మిన సిద్ధాంతాల కోసం పోరాడే సమయంలో సీతారాం ఏచూరి లేకపోవడం బాధాకరమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ శక్తుల్ని నిర్మూలించడానికి కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి పనిచేసే విధంగా ఏచూరి నిర్ణయాలు తీసుకోవడంలో కీలక భూమిక పోషించారని కొనియాడారు. ఆయనలాంటి వ్యక్తులు ఇప్పుడు భూతద్దం పెట్టి వెతికినా కనిపించరన్నారు. ఏది ఏమైనా వారు సూచించిన, పాటించిన విధానాలను ఫాలో అవుతామన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితోనే జమిలి ఎన్నికల వ్యతిరేక పోరాటంలో ముందుకు వెళ్లాలని సూచించారు. రాహుల్ గాంధీ సీతారాం ఏచూరిని మార్గనిర్దేశకుడిగా భావిస్తారన్నారు. కేంద్రమంత్రి రవనీత్ సింగ్ బిట్టు రాహుల్ గాంధీపై వాడిన పదజాలాన్ని ప్రధాని మోదీ ఖండించకపోవడం.. బీజేపీ విధానాలేంటో చూపిస్తున్నాయన్నారు. వీధి రౌడీ అలాంటి మాటలు మాట్లాడటం వేరు అని, కేంద్రమంత్రి వ్యాఖ్యలు చేయడం వేరని సీఎం తెలిపారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ విషయాన్ని అంత తేలికగా వదలబోమన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

# ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

**పోలీస్ శాఖ సహకారంతో నిందితులపై రౌడీషీట్స్**

**దాడికి గురైన డ్రైవర్ను పరామర్శించిన టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్**

**హైదరాబాద్ :** తమ సిబ్బందిపై దాడులకు పాల్పడితే తీవ్రమైన కఠిన చర్యలుంటాయని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. నిందితులపై పోలీస్ శాఖ సహకారంతో రౌడీ షీట్స్ తెరుస్తామని ఆయన స్పష్టం చేశారు. దుండగుల చేతిలో దాడికి గురై తార్నాక ఆర్టీసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కుషాయిగూడ డిపో డ్రైవర్ దారవత్ గణేష్ను వీసీ సజ్జనర్ శనివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితితో పాటు దాడి జరిగిన తీరును ఆయనను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డ డ్రైవర్ కు టీజీఎస్ఆర్టీసీ పూర్తిగా అండగా ఉంటుందని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు. డ్రైవర్కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. అఫ్జల్ గంజ్ నుంచి ఘట్కేసర్కు వెళ్తున్న రూట్ నంబర్ 231/1 మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులో విధులు నిర్వర్తిస్తోన్న డ్రైవర్ గణేష్పై దుండగులు విచక్షణరహితంగా దాడి చేశారు. ఎలాంటి తప్పు లేకున్నా బస్సును రోడ్డుపై ఆపి సీటులో కూర్చున్న డ్రైవర్ను అసభ్యపదజాలంతో దూషిస్తూ ఆరుగురు తీవ్రంగా కొట్టారు. డ్రైవర్ గణేష్ కు తీవ్ర గాయలవడంతో డ్రైవర్ అపస్మారక స్థితలోకి వెళ్లిపోయారు. వెంటనే ఆయనను తార్నాకలోని ఆర్టీసీ ఆస్పత్రికి తరలించారు. ఉస్మానియా యూనివర్శిటీ వై జంక్షన్ వద్ద శుక్రవారం జరిగిందీ ఘటన. ఈ ప్రమాదంలో తమ డ్రైవర్ది ఎలాంటి తప్పులేదని, బైక్లపై వచ్చి ఉద్దేశపూర్వకంగా దుండగులు దాడికి పాల్పడ్డారని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేయగానే.. హైదరాబాద్ కమిషనరేట్ ఉస్మానియా యూనివర్శిటీ పోలీసులు వెంటనే స్పందించారని చెప్పారు. దుండగులపై బీఎన్ఎస్లోని 109, 132, 352, 351(2),



తీ/లి 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారన్నారు. ఐదుగురు దుండగులను శనివారం అరెస్ట్ చేశారని తెలిపారు. ప్రజల మధ్య విధులు నిర్వర్తించే టీజీఎస్ఆర్టీసీ సిబ్బందిపై దాడి చేయడం బాధాకరమన్నారు. తమ సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని దెబ్బతిసే, మనోవేదనకు గురిచేసే ఇలాంటి దాడులను యాజమాన్యం ఏమాత్రం సహించబోదని, నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. డ్రైవర్ను పరామర్శించిన వారిలో జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, తార్నాక ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శైలజామూర్తి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, ఆస్పత్రి ఓఎస్డీ సైది రెడ్డి, సికింద్రాబాద్ ఆర్ఎం ఖుర్షీషా ఖాన్, తదితరులు ఉన్నారు.

## టీటీడీకి స్వచ్ఛమైన ఆవు నెయ్యి అందిస్తాం

-మొదటిపేజీ తరువాయి

సమర్పించే నైవేద్యాల కోసం స్వచ్ఛమైన, నాణ్యమైన ఉత్పత్తులను సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు సబ్యసాచి ఘోష్ టీటీడీ కార్యనిర్వహణ అధికారి జె.శ్యామలరావుకు శనివారం లేఖ ద్వారా ప్రభుత్వ ప్రతిపాదనను తెలిపారు. దేశవ్యాప్తంగా పాలు, పాల ఉత్పత్తుల రంగంలో తెలంగాణ విజయ డైరీ సంస్థ ప్రసిద్ధి చెందిందని గుర్తుచేశారు. వినియోగదారులకు విలువైన, నాణ్యమైన ఉత్పత్తులను సరఫరా చేసిన చరిత్రను కలిగి ఉందని ఆ లేఖలో పేర్కొన్నారు విజయ డైరీ ఉత్పత్తుల్లో నాణ్యతను నిర్ధారించడంతో పాటు, లక్షలాది మంది పాల రైతుల జీవనోపాధికి సంస్థ తోడ్పడుతుందని సబ్యసాచి ఘోష్ తెలిపారు.

శ్రీవారికి టీటీడీ సమర్పించే నైవేద్యాల కోసం స్వచ్ఛమైన, నాణ్యమైన పాలు, నెయ్యి, ఇతర పదార్థాలను సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పాలు, పెరుగు ఉత్పత్తుల రంగంలో తెలంగాణ విజయ డెయిరీ సంస్థ ప్రసిద్ధి చెందిందన్నారు. వినియోగదారులకు నాణ్యమైన, విలువైన ఉత్పత్తులను సరఫరా చేసిన చరిత్ర విజయ డెయిరీ కలిగి ఉందన్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానానికి అధిక నాణ్యత గల నెయ్యి, ఇతర పాల ఉత్పత్తుల అవసరాలన్నింటినీ తీర్చడానికి విజయ డైరీ సంస్థ సన్నద్ధంగా ఉందని అన్నారు. విజయ డైరీ ప్రభుత్వ సంస్థ అవడంతో సరఫరాల స్వచ్ఛత, నాణ్యత, ధరల విషయంలో పూర్తి పారదర్శకంగా ఉంటుందని సబ్యసాచి ఘోష్ తెలిపారు. దేవస్థానానికి, భక్తులకు సేవ చేసే అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ముఖ్యకార్యదర్శి సబ్యసాచి ఘోష్ టీటీడీ కార్యనిర్వహణ అధికారి జె.శ్యామలరావుకు రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

## గాంధీ కుటుంబం అంటేనే త్యాగాలకు ప్రతీక

-మొదటిపేజీ తరువాయి



అయితే అందుకు తెలంగాణ మంత్రి భట్టి విక్రమార్క స్ట్రాంగ్ గా మోదీకి కౌంటర్ ఇచ్చారు. దేశం కోసం తమ ప్రాణాలనే పణంగా పెట్టిన కుటుంబ నేపథ్యం కలిగిన పార్టీ చరిత్ర తమది అన్నారు. గాంధీ కుటుంబం అంటేనే త్యాగాలకు ప్రతీక అని అన్నారు. మొదటినుంచి ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. ప్రధాని మోదీ విద్వేషపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆయన వ్యాఖ్యలు ఖండిస్తున్నానని భట్టి అన్నారు. దేశ సమగ్రత, సమైక్యతకు పాటుపడే పార్టీ కాంగ్రెస్ అన్నారు. ఓట్ల కోసం, సీట్ల కోసం దేశ సమగ్రతను సర్వనాశనం చేస్తోంది బీజేపీయే అన్నారు. మోదీ అనుసరిస్తున్న ఏకపక్ష ధోరణి, నియంతృత్వ విధానాలను ప్రశ్నిస్తున్న పాపానికి రాహుల్ గాంధీని టార్గెట్ చేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ తన జోడో యాత్ర ద్వారా ప్రజాస్వామిక విధానాలను ప్రజలకు తెలియజేశారన్నారు. మోదీ మత తత్వ విధానాన్నిప్రజలకు తెలిసొచ్చేలా చేశారని అన్నారు. మోదీ విధానాలను దేశ ప్రజలంతా గమనిస్తున్నారని.. ఇప్పటికైనా మోదీ విద్వేష పూరిత వ్యాఖ్యానాలు మానుకోవాలని భట్టి అన్నారు.అమెరికా పర్యటన నిమిత్తం శనివారం వెళ్లారు. ఢిల్లీకి ఉదయం చేరుకుని అక్కడినుంచి యూఎస్ కు వెళ్లారు. అమెరికాలో జరుగుతున్న గ్రీన్ పవర్ రంగాలలో అత్యాధునిక పద్ధతులను స్టడీ చేయనుంది డిప్యూటీ సీఎం భట్టి ఆయన అధికార బృందం. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామిక వేత్తలను సైతం కలవనున్నారు.

## సామాన్య ప్రజలు సంతోషపడేలా పని చేయాలి

-మొదటిపేజీ తరువాయి



రెవెన్యూ యంత్రాంగం పాజిటివ్ దృక్పథంతో పని చేస్తూ ప్రజల్లో ఒక నమ్మకాన్ని కల్పించాలి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి. మాది ఎంప్లాయీస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం. ఎవరిమీద వ్యక్తిగత కోపాలు లేవు. మా తపన అంతా ఈ పేద ప్రజానీకానికి మేలు చేయాలన్నదే. రాబోయే రోజుల్లో రెవెన్యూ వ్యవస్థలో స్పష్టమైన మార్పు కనిపించాలి. ప్రభుత్వానికి రావలసిన ప్రతి రూపాయి రావాల్సిందే, ప్రతి అంగుళం రావాల్సిందే, గజం భూమి కూడా కబ్జాకు గురి కావొద్దు. ప్రభుత్వ భూములను కాపాడే విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా న్యాయపరంగా గట్టిగా వ్యవహరించాలి. ఈ విషయంలో సరైన సూచనలు, సలహాలు ఇవ్వడానికి వీలుగా సచివాలయంలోని రెవెన్యూ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో ప్రత్యేకంగా లీగల్ సెల్ ను ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వం తగిన ప్రత్యామ్నాయాలు సూచించకుండా వీఆర్ఓ, వీఏఓ వ్యవస్థను రద్దు చేయడం వల్ల, గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ వ్యవస్థ లేకుండా పోయిందని, ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి ఉండేలా రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తాం. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ నవీన్ మిత్తల్ పాల్గొన్నారు. తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ శ్రీ వి. లచ్చి రెడ్డి, ట్రెసా అధ్యక్షులు శ్రీ వంగా రవీందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ కే. చంద్ర మోహన్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాస్, తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ రాములు తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో బదిలీలు అయిన తహసీల్దార్లను పాత స్థానంలోనే కొనసాగించాలని అలాగే ఎమ్మార్వో, ఆర్డీవో పదోన్నతులు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పదోన్నతులు, తహసీల్దార్ల ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు, వాహనాల అద్దె బకాయిలు తదితర అంశాలను ఆయా సంఘాల ప్రతినిధులు మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన రెవెన్యూ చట్టం ముసాయిదాను స్వాగతించారు. అలాగే ~కోటా కింద 13 సంవత్సరాల పైబడి సర్వీస్ పూర్తి చేసుకున్న డిప్యూటీ కలెక్టర్లకు ×ూూ క్యాడర్ల కన్ఫర్మేషన్ పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.ఆర్థికేతర సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని మంత్రిగారు హామీ ఇచ్చారు. ఈ నెల 29వ తేదిన రాష్ట్రంలో ఉన్న ఎమ్మార్వో స్థాయి అధికారులతో, అక్టోబర్ 6వ తేదీన ఆర్డీవోలు, అదనపు కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లతో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు.

## సమావేశమైన పీఏసీ.. బీఆర్ఎస్ బాయ్ కాట్

**హైదరాబాద్ :** తెలంగాణలో ఇవాళ తొలిసారిగా పీఏసీ సమావేశమైంది. అరికెపూడి గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మంత్రులతోపాటు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు హాజరయ్యారు. సమావేశం ప్రారంభమైన కాసేపటికే బీఆర్ఎస్ నేతలు మంత్రులతో వాగ్వాదానికి దిగారు. అర్హత లేని గాంధీకి పీఏసీ ఛైర్మన్‌గా ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యకు నిరసనగా తాము సమావేశం నుంచి వాకౌట్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఉదయం 11 గంటల తర్వాత సమావేశమైన ప్రజాపద్దుల కమిటీ సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబుతోపాటు సభ్యులైన ప్రశాంత్ రెడ్డి, రావూరి ప్రకాశ్ రెడ్డి, వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, గంగుల కమలాకర్, రామ్‌రావు పవార్, అహ్మద్ బిన్న అబ్దుల్లా బలాల,కూనంనేని సాంబశివరావు సహా ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, బానుప్రసాద్‌రావు, జీవన్ రెడ్డి, ఎల్ రమణ హాజరయ్యారు. అసెంబ్లీ కమిటీలో హాల్‌లో జరిగిన సమావేశం ప్రారంభమైన కొత్తిసేపటికి వివాదం మొదలైంది. అరికెపూడి గాంధీని పీఏసీ ఛైర్న్‌గా నియమించడంపై బీఆర్ఎస్ సభ్యులు నిలదీశారు. ఎంపిక తీరు సరిగా లేదని వాగ్వాదానికి దిగారు. ఈ నియామకంలో కక్షపూరితంగా వ్యవహరించారని అందుకే ఈ భేటీని బహిష్కరిస్తున్నట్టు ప్రశాంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఎవర్నీ సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణం తీసుకున్నట్టు వెల్లడించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పనితీరును, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా కొన్ని కమిటీలు ఉంటాయి. వాటిలో ఒకటే ఈ ప్రజాపద్దుల కమిటీ. ఇందులో 9 మంది సభ్యులు ఉంటారు. ఇందులో ఛైర్మన్ పదవి మాత్రం ప్రతిపక్షంలో ఉన్న ప్రధాన పార్టీకి లభిస్తుంది. సభ్యుల సంఖ్య కూడా ఆయా పార్టీల సంఖ్యాబలం బట్టి కేటాయిస్తారు.

## సంపాదకీయం

# మారిపోయిన యుద్ధం

యుద్ధ విమానాలు గాల్లోకి ఎగరలేదు.. బాంబుల వర్షం కురిపించలేదు.. సైనికులు యుద్ధ క్షేత్రంలోకి రాలేదు.. తుపాకుల నుంచి బుల్లెట్ల వర్షం కురిపించలేదు. కానీ యుద్ధం జరిగింది.. ఉగ్రవాదుల ప్రాణాలు పోయాయి. ఇది సరికొత్త యుద్ధం.. సాంకేతిక సమరం. ఇంతవరకూ, హ్యాకింగ్ చేయడం.. ప్రభుత్వ వ్యవస్థలను స్తంభింప చేయడం వంటి టెక్నిలక్ వార్‌లు చూసాం. అయితే, ఇప్పుడు అదే టెక్నాలజీతో ప్రత్యర్థుల చేతుల్లో ఉన్న వస్తువులను పేల్చే యుద్ధ తంత్రం వచ్చేసింది. ఇది శాంపిల్ మాత్రమే.. ఇది నిజం.. సెప్టెంబర్ 18న ఇజ్రాయెల్, యుద్ధంలో "కొత్త శకం" ప్రారంభమైందని చెప్పకనే చెప్పింది. నిన్నటి వరకూ యుద్ధ విమానాలు, వార్ షిప్‌లు, ఆర్మీ సోల్జర్లతో నడిచిన యుద్ధంలో ఇప్పుడు రూటు మార్చింది. మిడిల్ ఈస్ట్‌ను విస్తృత యుద్ధం అంచుకు నెట్టివేసిన హిజ్బుల్లా లక్ష్యంగా ఇజ్రాయెల్ సరికొత్త యుద్ధాన్ని ప్రారంభించింది. ఇటీవల లెబనాన్‌లో చేసిన జంట దాడులతో తన కొత్త రూపాన్ని నిశ్శబ్దంగా అంగీకరించింది. ఇది ఎవ్వరూ ఊహించని విధ్వంసం. సెప్టెంబర్ 17న లెబనాన్‌లోని హిజ్బుల్లా తీవ్రవాదులు వాడుతున్న పేజర్లే బాంబులుగా మారాయి. టెక్ట్స్ మెసేజ్‌లు కోసం వాడే ఈ యంత్రం చేతిల్లోనో.. జేబుల్లోనో.. టేబుల్ పైనో.. ఎక్కడుంటే అక్కడే పేలిపోయి, ప్రాణాలు తీశాయి. ఒకటి కాదు రెండు కాదు, లెబనాన్ వ్యాప్తంగా వేల సంఖ్యలో పేజర్లు పేలిపోవడం ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఈ పేలుళ్లలో చిన్నారులతో సహా 12 మంది మృతి చెందారు. దాదాపు 3 వేల మంది గాయపడ్డారు. ఇది ఎలా జరిగిందో అర్థం చేసుకొని, తేరుకునే లోపే, లెబనాన్ బీరుట్‌తో పాటు దక్షిణ లెబనాన్‌లో వాకీ-టాకీలు కూడా పేలడం ప్రారంభించాయి. సెప్టెంబర్ 18న జరిగి వాకీ-టాకీ పేలుళ్లలో 20 మంది మృతి చెందగా, దాదాపు 500 మంది గాయపడ్డారు.సరిగ్గా 24 గంటల్లోనే రెండు పరికరాలు బాంబులుగా మారి ప్రాణాలు తీసాయి. ఇవి రోజూ మనం వాడుతున్న సెల్ ఫోన్ల వంటివే. పేజర్లు.. మెసేజ్‌ల కోసం మాత్రమే వాడితే, ఇన్‌స్టెంట్ వాయిస్ కమాండ్ల కోసం వాకీ-టాకీలు వాడతారు. అయితే, ఇలాంటి అనూహ్య దాడులకు ఇజ్రాయెలే కారణమని లెబనాన్‌లోని హిజ్బుల్లాతో పాటు, ఇరాన్ కూడా నిప్పులు చెరుగుతుంటే.. ఇజ్రాయెల్ మాత్రం, ఎప్పటి లాగే మౌనంగా ఉంది. దీనికి కారణం మేమని గానీ, మేము కాదు అని గానీ ఇజ్రాయెల్ ఇంత వరకూ చెప్పనే లేదు. సెప్టెంబర్ 17 నాటి పేజర్ పేలుళ్లపై వ్యాఖ్యానించడానికి ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గాలంట్ నిరాకరించిన తర్వాత.. 24 గంటల్లో.. అంటే, సెప్టెంబర్ 18న ఉత్తర ఇజ్రాయెల్‌లోని రామత్-డేవిడ్ వైమానిక దళ స్థావరాన్ని సందర్శించారు గాలంట్. అప్పుడు గానీ ఈ దాడులకు సంబంధించి నోరు విప్పారు. అందులోనూ, చాలా స్ట్రాటజిక్‌గా మాట్లాడారు. "మేము ఈ యుద్ధంలో కొత్త శకం ప్రారంభంలో ఉన్నాం. కాలానికి తగ్గట్లు మనల్ని మనం తయారుచేసుకోవాలి" అని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి గాలంట్ అన్నారు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ అద్భుతమైన విజయాలను ప్రశంసిస్తూ.. దేశ భద్రతా ఏజెన్సీ, షిన్ బెట్‌తో పాటు, దాని గూఢచార సంస్థ మొసాద్‌తో కలిసి ఇజ్రాయెల్ దిగ్విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే, ఈ మాటలను బట్టి, లెబనాన్‌లో జరిగిన ఘటనలకు ఇజ్రాయెల్ కారణమని స్పష్టంగానే తెలుస్తుంది.ఇజ్రాయెల్ ఇంత త్వరగా ఇది తమ పని అని చెబుతుందని ఎవ్వరూ అనుకోలేదు. ఒక విధంగా రక్షణ మంత్రి గాలంట్ వ్యాఖ్యలు ఈ జంట దాడుల్లో ఇజ్రాయెల్ పాత్రను స్పష్టంగా అంగీరించినట్లే అనుకోవాలి. సెప్టెంబర్ 17 నాటి ఆపరేషన్ ? ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్, గూఢచార సంస్థ మొస్సాద్ కలిసి చేసిన ఉమ్మడి ప్రయత్నమనే నివేదికలు ఉన్న తరుణంలో? గాలంట్ వ్యాఖ్యలను కూడా కలుపుకుంటే, లెబనాన్ జంట దాడులు హిజ్బుల్లాపై ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధంలో భాగమనే అనుకోవాలి. ఒక విధంగా ఇది "యూజ్ ఇట్ ఆర్ లూజ్ ఇట్" అనే కీలక నిర్ణయం తీసుకోవాల్సిన తరుణంలోనే ఇజ్రాయెల్ దీనికి సిద్ధపడినట్లు తెలుస్తోంది. అంటే, లెబనాన్‌లోని హిజ్బుల్లా గ్రూపు వాడుతున్న పేజర్లలో పేలుడు సామాగ్రిని తయారీ దశలోనే అమర్చిన ఇజ్రాయెల్ వాటిని వాడాల్సిన టైమ్ వచ్చింది కాబట్టి వాడేసినట్లు తెలుస్తోంది. ఇరాన్ మద్దతు ఉన్న హమాస్, హిజ్బుల్లాతో యుద్ధం చేయడానికి ఇజ్రాయెల్ సెప్టెంబర్ 16న ఓటు వేసింది. ఇది జరిగిన కొన్ని గంటల తర్వాత పేజర్ పేలుళ్లు సంభవించడం ఇజ్రాయెల్ ప్రిప్లాన్డ్‌గానే ఈ అటాక్ చేసిందని చెప్పకనే చెబుతోంది.హిజ్బుల్లా, ఇజ్రాయెల్ మధ్య దాదాపు ఒక సంవత్సరం పాటు నడిచిన సంఘర్షణల తర్వాత, దక్షిణ లెబనాన్, ఉత్తర ఇజ్రాయెల్‌లో పదివేల మంది ప్రజలు వేరే ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వానికి ఇజ్రాయెల్ నివాసితులు తిరిగి రావడం రాజకీయ అవసరంగా మారింది. అందుకే, ఇజ్రాయెల్ తన అధికారిక యుద్ధ లక్ష్యాన్ని మొదటిసారి ప్రకటించి, హిజ్బుల్లాపై యుద్ధానికి ఓటు వేసింది. సెప్టెంబర్ 18న, నెతన్యాహు తన ఇజ్రాయెల్ ఉత్తరాన నివశించే ప్రజలను సురక్షితంగా వారి ఇళ్లకు తిరిగి తీసుకురండి అని కూడా ప్రకటించారు. తర్వాత, ఇజ్రాయెల్ డిఫన్స్ ఫోర్స్ తన 98వ శాఖను గాజా నుండి ఉత్తర ఇజ్రాయెల్‌కు తరలించే విషయం బయటపడింది. దీన్ని బట్టి, ఇజ్రాయెల్ ఉత్తర దిశలో యుద్ధం తీవ్రతరమవుతుందని అప్పుడే హింట్ ఇచ్చినట్లయ్యింది. తైవన్‌కు చెందిన గోల్డ్ అపోలో తన బ్రాండ్ పేరుతో వచ్చిన పెజర్లను తాము తయారుచేయలేదనీ.. బుడాపెస్ట్-నమోదిత పంపిణీదారుకు చెందిన కంపెనీకి తమ బ్రాండ్‌తో పేజర్లు తయారు చేయడానికి అనుమతి ఇచ్చామనీ, బహుశా పేలుడుకు గురైన పేజర్లు అక్కడి నుండే వచ్చి ఉండొచ్చని ప్రకటించింది. అయితే, హంగేరియన్ అధికారులు గోల్డ్ అపోలో వ్యాఖ్యలను ఖండించారు. ఃంఅ కన్సల్టింగ్ సంస్థకు తయారీ సైట్‌లు లేవని, అది కేవలం "బిజినెస్ బ్రోకర్"గానే ఉందని అన్నారు.ఏది ఏమైనప్పటికీ, పేలుడుకు కారణమైన ఈ పరికరాలు ఎక్కడ నుండి వచ్చాయన్నది సస్పెన్స్‌గానే ఉంది. అయితే, తక్కువ-టెక్నాలజీతో తయారు చేసిన వైర్‌లెస్ కమ్యూనికేషన్ పరికరాలు శత్రు సైన్యాల నిఘాకు అందవనే కారణంతోనే హిజ్బుల్లా వాటిని వాడినప్పటికీ అవి వాళ్లకు యమపాశాలయ్యాయి. ఈ పరిణామం, తైవాన్ నుండి హంగేరీ వరకు విస్తరించి ఉన్న సీక్రెట్ సరఫరా గొలుసుపై అనుమానాలను రేకెత్తించాయి. తైవాన్ తయారీదారు గోల్డ్ అపోలో నుండి ఆర్డర్ చేసిన పేజర్ల బ్యాచ్‌లో ఇజ్రాయెల్ పేలుడు పదార్థాలను దాచిపెట్టడం, హిజ్బుల్లా లక్ష్యంగానే చేసిన పని అని కొన్ని నివేదికలు చెబుతున్నాయి..ఈ మధ్యలో.. లెబనాన్‌లో జరిగిన హననంపై యునైటెడ్ నేషన్స్ హ్యూమన్ రైట్స్ చీఫ్, వోల్కర్ టర్క్ కీలక వ్యాఖ్యలు చేశారు. పేజర్ దాడులు అంతర్జాతీయ మానవతా చట్టాన్ని ఉల్లంఘించాయని అన్నారు. బూబీ ట్రాప్‌లను ఉపయోగించడాన్ని అంతర్జాతీయ సమాజం నిషేధించిన విషయాన్ని గుర్తుచేశారు. పౌరులు ఆకర్షితులయ్యే వస్తువుల్లో.. లేదంటే, సాధారణ పౌర జీవితంలో రోజువారీ ఉపయోగించే వస్తువుల్లో మోసపూరితంగా ఇలాంటి పేలుడు పదార్థాలు ఉంచడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని తేల్చారు.

# త్యాగాల కుటుంబంపై నిందలా?

మీరే దేవత... మీ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.. అంటూ ఆనాడు కుటుంబ సమేతంగా ఢిల్లీ వెళ్లి సోనియాగాంధీ కాళ్లమీద పడిన కేసీఆర్.. గంటల్లోనే మాట మార్చేశారు. దళితుడిని సీఎం చేస్తా.. అంటూ ప్లేటు ఫిరాయించారు. అందుకే కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు అది నోరా... మూసీలో కలిసే మోరా?.. అంటూ శాపనార్థాలు పెట్టారు. అధికారంలో ఉన్న పదేళ్లు అహంకారంతో విర్రవీగారు. తండ్రి సీఎం.. కొడుకు మంత్రి, బిడ్డ ఎంపీ, మేనల్లుడు మంత్రి. సడ్డకుని కొడుకు రాజ్యసభ ఎంపీ.. ఇలా కుటుంబంలో అరడజను పదవులు తీసుకున్నారు. కానీ దేశం కోసం ప్రాణాలను, పదవులను త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని విమర్శిస్తున్నారు.సచివాలయం ముందు రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెడితే జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన ప్రధాని అయ్యే టైంకు కేటీఆర్ వయసెంత?... ఆయన స్థానమేంటి?.. ఇప్పుడు తెలంగాణతో ఆయనకేం సంబంధమని విమర్శిస్తున్నారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీకి ఆద్యుడు రాజీవ్‌గాంధీయే అంటూ తన తండ్రి ఓపెన్‌గా చేసిన కామెంట్లను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలి. రాష్ట్రాన్ని ఇస్తే చాలు... నాకు ఇంకేం అక్కర్లేదు... అంటూ కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీని వేనోళ్లతో కేసీఆర్ పొగిడిన మాటల్ని గుర్తుకు తెచ్చుకోవాలి. అధికారం పోగానే కాంగ్రెస్‌ను, గాంధీ కుటుంబాన్ని తిట్టడం మొదలు పెట్టారు. వారికి ఆ స్థాయి, అర్హత ఉన్నదా? ప్రధాని స్థాయిలో రాజీవ్‌గాంధీ ఐటీ టెక్నాలజీని దేశంలో ఎంకరేజ్ చేయకుంటే కేటీఆర్ ఐటీ మంత్రి అయ్యేటోడా? దేశ స్వాతంత్ర్యం కోసం నెహ్రూ కుటుంబీకులు స్వంత ఆస్తుల్ని వదులుకున్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ రక్తాన్ని చిందించి ప్రాణాలను బలిపెట్టారు. రాజీవ్‌గాంధీ మరణం తర్వాత పదవులు తీసుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నా గడ్డిపోచలాగా వదిలేసుకున్నారు. తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావుకు అవకాశం ఇచ్చారు. 1990వ దశకం నుంచీ సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలు పదవులకు దూరంగానే ఉన్నారు. త్యాగం అనేది గాంధీ కుటుంబం డీఎన్ఏ. అబద్ధాలు, మోసం, అవినీతి కేసీఆర్ ఫ్యామిలీ డీఎన్ఏ. గాంధీ కుటుంబాన్ని విమర్శించే స్థాయి ఈ కుటుంబానికెక్కడిది? దశాబ్దాల పాటు దేశాన్ని ఏలినా గాంధీ కుటుంబానికి సొంతిల్లే లేదు. పదేండ్లు రాష్ట్రంలో పవర్‌లో ఉన్న కేసీఆర్ కుటుంబానికి వందలాది ఎకరాల్లో ఫామ్ హౌజ్‌లు ఎట్లొచ్చాయి? మహిళలకు స్థానిక సంస్థల్లో 50% రిజర్వేషన్లు, 21వ శతాబ్దపు అవసరాలకు అనుగుణంగా ఐటీ రంగాన్ని ప్రోత్సహించడం, పంచాయతీరాజ్ చట్టాన్ని పటిష్టం చేసి గ్రామ పంచాయితీలకు నేరుగా నిధులు పొందేలా చట్టబద్ధత కల్పించడం, 18 సంవత్సరాల యువతకు ఓటు హక్కు కల్పించడం.. ఇవన్నీ రాజీవ్‌గాంధీ క్రెడిట్. దేశ సమగ్రత కోసం ప్రాణాలిచ్చాడు. అలాంటి మహనీయుడి విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠిస్తే తొలగిస్తామని, గాంధీభవన్‌కు పంపిస్తామని కేటీఆర్ అంటున్నాడు. ఆ విగ్రహాన్ని టచ్ చేసే దమ్ముందా? కేటీఆర్ లాగనే గులాబీ లీడర్లు కారుకూతలు కూస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులారా! తెలంగాణ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో మీ స్థాయి ఏంటో చూయించారు. పార్లమెంట్ ఎన్నికల్లో మీ ఔకాత్ (స్టేటస్) చూపించి కనీసం డిపాజిట్ కూడా రాకుండా చేసి గుండు సున్నా సీట్లు ఇచ్చారు. అయినా ఇంకా మీకు సిగ్గు రాలేదా? దళితుడే తొలి ముఖ్యమంత్రి అంటూ బీరాలు పలికి మొదటి రోజే మోసం చేసిన కేసీఆర్ పదేండ్లూ దానికే అలవాటుపడ్డారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీ లు, ఎమ్మెల్సీ.. ఇలా పదవులు పొంది రాష్ట్ర సంపదను నిలువునా దోచుకున్నారు. వేల కోట్ల రూపాయలు పోగేసుకున్నారు. వేలాది ఎకరాలను దిగమింగారు. వందలాది ఎకరాల్లో ఫామ్ హౌజ్‌లు కట్టుకున్నారు. రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారు. భూమి లేని పేద దళిత కుటుంబాలకు మూడెకరాల సాగుభూమి అని మాట తప్పారు. పేదలకు ఇంది రమ్మ పంచిన లక్షల ఎకరాల అసైన్డ్ భూములనూ లాగేసుకున్నారు. రియల్టర్లకు క్విడ్ ప్రో క్రింద వాటిని అమ్ముకున్నారు. సాగునీటి ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్, ఆయన వంద మాగధులు, కొంతమంది అధికారులు కలిసి అవినీతికి పాల్పడ్డారు. ఇన్ని ఘోరాలకు పాల్పడి ఇప్పుడు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ కుటుంబాన్ని విమర్శించే నైతిక హక్కు వీరికి ఎక్కడిది? నిఖార్సయిన తెలంగాణ వాదులు, ఆస్తులు పదవులు త్యాగం చేసిన నాలాంటి వారినెంతో మందిని నడి మధ్యలోనే గొంతు కోసి రాజకీయాల నుంచి గెంటే శారు. నీ కుటుంబ సభ్యుల కాళ్లు పట్టి నీ బాంచెన్.. అన్నవాళ్లనే పట్టించుకున్నావ్. ఉద్యమకారుల్ని దూరం పెట్టావు. కేసీఆర్... అందుకే నీకు ఈ గతి పట్టింది. తెలంగాణను జాగీర్ అనుకున్నావ్.. ఇష్టారాజ్యంగా పాలన సాగించావ్... ఎల్లకాలం నీవు, నీ కుటుంబమే పాలిస్తామనుకొన్నావ్... హైదరాబాద్ ప్రగతి భవన్ గడీ మొదలు అన్ని జిల్లాల్లో ఎస్సీ/ఎస్టీల అసైన్డ్ ల్యాండ్స్‌తో సహా అన్ని ప్రభుత్వ భూములనూ కబ్జా చేసుకుని ఫామ్ హౌజ్‌లు నిర్మించుకున్నావ్... అధికారాన్ని నీ స్వార్థానికే వాడుకున్నావ్... రాజకీయాల్లో నేను నీకంటే సీనియర్‌ని. 1978లోనే నేను ఎంఎల్ఏను, ఆ తర్వాత మంత్రిని. మళ్లీ 1983లో నేను ఎమ్మెల్యేగా గెలిచాను. నువ్వేమో ఫుల్ వేవ్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ టికెట్ మీద పోటీచేసి ఓడిపోయావు. అప్పుడు నీ పరిస్థితి ఇప్పటి తరానికి తెలియకున్నా నాలాంటి చాలా మందికి తెలుసు. ఈ రోజు ఇన్ని లక్షల కోట్ల సొమ్ము, వేలాది ఎకరాల భూములు నీకెక్కడినుండి వచ్చాయి? ఉద్యమం తర్వాత దశాబ్దకాలంగా నాలాంటివాళ్లకు, ఉద్యమకారులకు నిద్రాహారాలు లేకుండా చేశావ్. ఇప్పుడు ఎన్నికల్లో ఓటమితో ఫామ్ హౌజ్‌కు పరిమితమయ్యావు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా రేవంత్‌రెడ్డి మూడేండ్ల క్రితం బాధ్యతలు తీసుకున్ననాడే కేసీఆర్‌ను గద్దె దింపుతానంటూ గజ్వేల్ వేదికగా ఛాలెంజ్ చేశారు. రేవంత్ పీసీసీ చీఫ్ అయిననాడే కేసీఆర్‌కు సరైన మొనగాడు అని ఓపెన్‌గానే అన్నాను. ఇప్పుడు అదే నిజమైంది. దాన్ని 2023 డిసెంబరులో సాకారం చేశారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని టచ్ చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలే చూసుకుంటారంటూ తాజాగా హెచ్చరించారు. దీన్ని కేసీఆర్, కేటీఆర్ గమనంలోకి ఉంచుకుంటారనే ఆశిస్తున్నా..

# జమిలి ఎన్నికలపై విస్తృత చర్చ అవసరం!

'ఒకే దేశం-ఒకే ఎన్నిక' నిర్వహణ సాధ్యాసాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో వేసిన కమిటీ ఇచ్చిన నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించడంతో దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలలో ఇప్పుడు రాజకీయ వేడి రాజుకుంటోంది.ప్రజాస్వామ్యవాదులు చర్చకు ఉపక్రమించగా, మేథావులలో మేథోమధనం మొదలైంది. కేంద్రం లోని ఎన్డీఏ ప్రభుత్వం శరవేగంగా జమిలి ఎన్నికల బిల్లుకు సిద్ధపడుతుండగా ప్రతిపక్షాలు మాత్రం ప్రజాస్వామ్య హక్కుల్ని కాలరాస్తున్నారని గగ్గోలు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికలు దేశానికి వరమా? శాపమా? పరిశీలిద్దాం. ఏకకాల ఎన్నికల ఆలోచన భారతదేశానికి కొత్తేమి కాదు. స్వాతంత్ర్యానంతరం మొదటి ఇరవై సంవత్సరాల పాటు పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీలకు సాధారణ ఎన్నికలు కలిపి జరిగాయి. అయితే, 1968-69లో కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు, 1970లో పార్లమెంట్ రద్దు కావడంతో 1971లో జరిగిన సాధారణ ఎన్నికల వల్ల ఈ ప్రక్రియకు విఘాతం కలిగింది. ప్రస్తుతం లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు వేరువేరుగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఐదేళ్ల పదవీకాలం పూర్తి కావడం, లేదా శాసన వ్యవస్థలు ముందస్తుగా రద్దు కావడం అనేది అన్ని శాసన వ్యవస్థలకు ఏకరీతిగా లేకపోవడం వల్ల కాలానుగుణంగా వేటికవే వేరువేరుగా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. దేశంలో సగటున ఏడాదికి 5 నుంచి 7 అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. దీనివల్ల తలెత్తే సమస్యల కారణంగా రాష్ట్ర అసెంబ్లీకి, లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేలా వ్యవస్థను రూపొందించాలని ఎన్నికల సంఘం సూచిం చింది. 1999లో జస్టిస్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ కూడా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని సిఫార్సు చేసింది. 2015లో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ 79వ నివేదిక సైతం ఏకకాల ఎన్నికల నిర్వహణకు తన మద్దతును పునరుద్ఘాటించింది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనను 2016 లో ప్రధాని మోడీ మళ్లీ తెరపైకి తెచ్చారు. 2017లో ఏకకాల ఎన్నికలపై వర్కింగ్ పేపర్‌ను నీతి ఆయోగ్ తయారు చేసింది. ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశం కోసం కనీసం ఐదు రాజ్యాంగ మార్పులు అవసరమని పేర్కొంటూ లా కమిషన్ కూడా 2018 ఆగస్టు 30న వర్కింగ్ పేపర్‌ను రూపొందిం చింది. దేశంలోని రాష్ట్రాలు అసెంబ్లీ గల కేంద్రపాలిత ప్రాంతాల్లో దాదాపు 4120 ఎమ్మెల్యేలు ఉన్నా రు. విడివిడిగా ఎన్నికలు నిర్వహిస్తే ఒక్కోసారి దాదాపు వందల కోట్లు ఖర్చు అవుతోంది. ఏర్పాట్లు, జీతాలు, సెక్యూరిటీల కోసం గణనీయమైన మొత్తంలో డబ్బు ఖర్చు చేయబడుతుంది. ఈగ్రాఫ్‌లో ఎన్నికల ఖర్చులు కొన్నేళ్లుగా పెరుగుతున్నట్లు చూపుతోంది. 2014 నుండి 2022 వరకు జరిగిన 50 అసెంబ్లీ ఎన్నికలకు ఏడు వేల కోట్లు ఖర్చయిందని కేంద్రం వెల్లడించింది. కాగా సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ నివేదిక ప్రకారం, 2019 పార్లమెంట్ ఎన్నికల ఖర్చు రూ.60,000 కోట్లకు పెరిగిందని వెల్లడించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వాన్ని ఎన్నుకునే సమయంలో ఖర్చును



పరిగణలోనికి తీసుకోరాదని, అధిక ఖర్చు వస్తుందని భావిస్తే ఐదు సంవత్సరాలకు బదులు పది, ఇరవై సంవత్సరాలకొకసారి ఎన్నికలు నిర్వహించవచ్చు కదా అని ప్రజాస్వామిక వాదులు వాదిస్తున్నారు. ఎన్నికల సమయంలో చాలాకాలం పాటు పోలింగ్, భద్రతా సిబ్బంది నిమగ్నమ వ్వడం వల్ల సమయం వృధా కావడమే కాకుండా ప్రభుత్వోద్యోగుల విధుల్లో తరచూ ఆటంకాలు ఏర్పడుతున్నాయి. దానికి తోడు నిరంతరం ఎక్కడో ఒకచోట ఎన్నికలు జరుగుతూ ఉండటం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉండడంవల్ల ప్రజాసంక్షేమం కోసం కొత్త ప్రాజెక్టులు ప్రారంభించబడకపోగా జరగుతున్న అభివృద్ధి పనులు నత్త నడకన నడుస్తున్నాయని వాదిస్తున్నారు. ఏకకాల ఎన్నికలు నిర్వహించడం వల్ల పాలనా దక్షత పెరగడమే కాకుండా ద్వేష పూరిత ప్రసంగాలు, హింస, ఇతర శాంతి భద్రతల సమస్యలలో గణనీయమైన తగ్గింపు ఉంటుందని ప్రభుత్వ వర్గాలు వాదిస్తున్నాయి. తరచూ ఎన్నికలు జరుగుతూ ఉన్నందున ఉచిత పథకాలకు రాజకీయ పార్టీలు పెద్దపీట వేస్తున్నాయి. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ప్రభుత్వాలు విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటున్నాయి. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారుతున్నదని, కొన్నిసార్లు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడుతున్నదని ఆర్థికవేత్తలు ఆందోళన చెందుతున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 83(2),172 వరు సగా లోక్‌సభ రాష్ట్ర శాసనసభల పదవీకాలాన్ని ఐదేళ్లుగా నిర్దేశిస్తున్నాయి. గడువు ముగియక ముందే అధికార పార్టీ విశ్వాసం కోల్పోతే మళ్లీ ఎన్నికలు వస్తాయా లేక రాష్ట్రపతి పాలన విధిస్తారా? అనేది తేల్చాలి. ఒకే సమయంలో ఎన్నికలు నిర్వహిస్తే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యం త్రాలు, సిబ్బంది, ఇతర వనరుల లభ్యతతో పాటు, భద్రతాపరంగా సవాళ్లను సృష్టిస్తుంది. ఇంత పెద్ద కసరత్తును నిర్వహించడంలో ఎన్నికల కమిషన్‌కు ఇబ్బందులు ఎదురుకావచ్చు. ఆర్టికల్ 1 'యూనియన్ ఆఫ్ స్టేట్స్'గా పరిగణించబడుతునందున 'ఒకే' అనే ఊహ సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుంది. జస్టిస్ బి.ఎస్ చౌహాన్ నేతృత్వంలోని లా కమిషన్ తన నివేదికలో రాజ్యాంగం యొక్క ప్రస్తుత నిర్మాణం ప్రకారం ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదని పేర్కొంది. అయితే ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల గెలిచిన రాజకీయ పార్టీ లేదా కూటమి లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో విజయం సాధించే అవకాశం 77% ఏర్పడుతుందని 2015లో ఐడీఎఫ్‌సీ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన ఒక అధ్యయనం కనుగొంది. మానవులు ఆరోగ్యంగా ఉండాలంటే సమతు ల ఆహారం ఎలా అవసరం పడుతుందో ప్రజా స్వామ్య వ్యవస్థ పటిష్టంగా పరిపుష్టిగా ఆరో గ్యంగా ఉండాలంటే విభిన్న ఆలోచనలు ఉన్న బహుపాక్షిక రాజకీయ పార్టీలు ఆవశ్యకం. తద్వారా ప్రశ్నించే తత్వం బలపడి ప్రజాస్వా మ్యం బలోపేతం అవుతుంది. అందువల్ల 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' అమలు చేయాల్సిన అవసరం ఉందా లేదా? అని నిర్ణయించుకునే అవకాశం దేశం మొత్తానికి ఇవ్వాలి. ఏకకాల ఎన్నికల ఆవశ్యకత, దాని సాధ్యాసాధ్యాలపై అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం ఉండాలి. ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించడం వల్ల కలిగే ప్రయోజనాలు, సవాళ్ల గురించి విస్తృత చర్చ జరగాలి.

## వైకాపా మోసం చేసింది

## గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

**గన్నవరం :** నా రాజకీయ జీవితం ప్రతి ఒక్కరికి తెలుసు. 2014 ఎన్నికల్లో నేను పెనమలూరు సీటు అడగటం జరిగింది .సీటు ఇస్తానని వైసిపి పార్టి నన్ను నమ్మించి వచ్చాక... బ్రతిమిలాడి గన్నవరం నియోజకవర్గం పంపారని గన్నవరం ఎమ్మెల్యే యాల్లగడ్డ వెంకట్రావు అన్నారు., 13 మాసాలు కెడిసిసి బ్యాంకు చైర్మన్ గా పని చేశాను. రైతులకు సేవ చేసే అవకాశం వచ్చిందని సంతోషించాను. దేశంలో నెం.1 స్థానంకు కెడిసిసి బ్యాంకు ను తీసుకుని వెళ్లాను. 5వేల కోట్లు టర్నోవర్ ఉన్న బ్యాంకు 8500 కోట్లకు పైగా తీసుకుని వెళ్లాను. కెడిసిసి బ్యాంకు ను నేను అభివృద్ధి చేస్తే నన్ను చైర్మన్ గా తొలగించిన నీచమైన ప్రభుత్వం అప్పటి వైసిపి ప్రభుత్వం . గన్నవరం రాజకీయాల్లో నేను యుద్ధం చేశాను. ఒక రాక్షసుడి తో పోటి చేశాను .... యజ్ఞంలా పని చేశాను. గత ఎమ్మెల్యే వ్యవస్థలను మ్యానేజ్ చేయడంలో దిట్ట . నా రాజకీయ జీవితంలో ఎప్పుడు ఎవరి మీద వ్యక్తిగత గత విమర్శలు చేయలేదు. బుతులు తిట్టడానికే రాజకీయాలు అంటే కుదరదు. రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని మూడు సార్లు యాగాలు చేశానని అన్నారు.

యాగాలు ఇష్టం తో చేశా. చంద్రబాబు నాయుడు ప్రతి పక్ష హోదా కూడ పోగడుదామని అనాడు జగన్ అనుకున్నాడు. నేడు ఆయనకు ప్రతి పక్ష హోదా లేకుండా పోయింది. చంద్రబాబు పగ ను నేను మోసాను. గన్నవరం ప్రజలు చంద్రబాబు అవమానానకి సమాధానం గా నన్ను గెలిపించారు. మంచి చేయడానికి రాజకీయాల్లోకి వచ్చాను. ఖచ్చితంగా మంచి చేస్తాను. మల్లవల్లి లో ఎకరం 40 లక్షలు ఉంటే ఇప్పుడు 2 కోట్ల కు చేరింది . ఐఐఐటి గచ్చిబౌలి ని గన్నవరం తీసకుని వచ్చేందు కు కృషి చేస్తున్నాను. నేను పని చేసిన బ్యాంకు పైనే ఎంక్వైరి వేయాలని కోరిన వ్యక్తి ని. ఇలాంటి నా పై ఒక దిన పత్రికలో నువ్వే మైనా మునార్క్ వా అంటూ అర్టికల్ రాసారు. కృష్ణ జిల్లా జగన్ పాదయాత్ర లో నేను అందరికి అన్నం పెడితే నాకు సున్నం పెట్టారు. కెడిసిసి అధికారి పై దాడి చేశాను అని రాశారు

# ఇంటివద్దకే వెళ్లి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ





**- సిఎంఆర్ఎఫ్ కల్యాణ లక్ష్మి చెక్కులను మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు.**

**- చెక్కులు అందజేసిన మంత్రి దుద్దిళ్ళ వ్యక్తి గత సహాయకులు చంద్రశేఖర్**

**అగ్నిధార న్యూస్ మంథని :** కాటారం మండలానికి 25 కళ్యాణ లక్ష్మి చెక్కులు,మలహర్ రావు మండలానికి కళ్యాణ లక్ష్మి 20 చెక్కులు, మహాదేవపూర్ కళ్యాణ 21 లక్ష్మి చెక్కులను , సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారి చేతులకి అందజేయడం జరిగింది.శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర ఐటి , పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో కాటారం మండలానికి 25 కళ్యాణ లక్ష్మి చెక్కులు,మలహర్ రావు మండలానికి 20 కళ్యాణ లక్ష్మి చెక్కులు, మహాదేవపూర్ మండలానికి 21 కళ్యాణ లక్ష్మి చెక్కులను , సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేసి ఇప్పించారు.

పలు గ్రామాలలో పర్యటించి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ : మల్హర్ రావు,కాటారం, మహాదేవపూర్ మండలాలకు చెందిన చెక్కులను వారి గ్రామం వద్దకే వచ్చి మంత్రి ఆదేశాల మేరకు శనివారం రోజు మలహర్ రావు మండలం మల్లారం, తాడిచెర్ల,ఇప్పలపల్లి, కుంభంపల్లి,చిన్నతుండ్ల, పెద్ద తుండ్ల, కొండం పేట, వల్లెంకుంట, రుద్రారం,కాటారం మండలం బయ్యారం, మేడిపల్లి, కాటారం, గారేపల్లి, చిదనపల్లి, ఆదివారం పేట, ప్రతాపగిరి,ధన్వాడ, సుందరాజిపేట,దేవరంపల్లి, రేగుల గూడెం, దామెర కుంట, విలాసాగర్ మరియు మాహాదేవ్ పూర్ మండలము మాహాదేవపూర్, రాపల్లి కోట, సూరారం, బొమ్మపూర్, అన్నారం, పలుగుల, కాళేశ్వరం సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.మంథని నియోజకవర్గంలోని పలు ఆస్పత్రిలలో అనారోగ్యంతో చికిత్స పొంది సహాయం కొరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వీరికి ప్రభుత్వం నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేపించారు. చెక్కులను మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వారి ప్రభుత్వ వ్యక్తిగత సహాయకులు ఆకుల చంద్రశేఖర్ వారి గ్రామానికి వెళ్లి వారి ఇంటి వద్ద ఈ చెక్కులు అందచేశారు.

# సహకార స్ఫూర్తిని కొనసాగించిన దార్శనీకుడు సత్యనారాయణ రెడ్డి

**- సంతాప సభలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

అగ్నిధార న్యూస్ మంథని : సహకార సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ సహకార స్ఫూర్తిని కొనసాగించిన దార్శనీకుడు మాదాడి సత్యనారాయణ రెడ్డి అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శనివారం మంథని సహకార సంఘం కార్యాలయంలో సహకార సంఘం మాజీ చైర్మన్, కెడిసిసి బ్యాంక్ కరీంనగర్ ఉపాధ్యక్షుడు మాదాడి సత్యనారాయణ రెడ్డి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ప్రస్తుత, గత పాలకవర్గ సభ్యులు సత్యనారాయణ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ....సత్యనారాయణ రెడ్డి ఎస్సారెస్పి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ గా పనిచేసి కాలువ లైనింగ్ పనులు చేపట్టి మంథని ప్రాంతంలోని టేలెండ్ ప్రాంతాలకు నీరందించిన ఘనత సత్యనారాయణదేనని అన్నారు. రాజకీయాల్లో చాలా అరుదుగా ఉంటూ ఒక విలక్షణమైన వ్యక్తిత్వం కలిగిన నాయకుడు సత్యనారాయణ రెడ్డి అని ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన సమయంలో



మాట్లాడిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో సింగిల్ విండో చైర్మన్, కెడిసిసి బ్యాంక్ ఉపాధ్యక్షులుగా ఎన్నికై మంథని ప్రాంత రైతులకు సంఘం ద్వారా వివిధ రకాల రుణాలు అందించడం జరిగిందని అన్నారు.అంతేగాకుండా పెంకుటిల్లులో ఉన్న సంఘ కార్యాలయానికి సత్యనారాయణ రెడ్డి, అప్పటి పాలకవర్గం సమిష్టి కృషితో పక్కా భవన నిర్మాణం కోసం డిసిఎంఎస్ భూమిని అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి కార్యాలయ భవన నిర్మాణం, గోదాం నిర్మాణం చేపట్టారని అన్నారు. అంతేగాకుండా వైఎస్ రాజశేఖర్ రెడ్డి హాయాంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారం తో సహకార సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లు నిర్వహించడానికి కేంద్రాల మంజూరు తీసుకువచ్చి విజయవంతంగా నిర్వహించా రన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మీ-మొండయ్య, దేవళ్ల విజయ్ కుమార్, మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ-సురేష్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మూల సరోజన, ఏఎంసి మాజీ చైర్మన్లు అజీంఖాన్, ఆకుల కిరణ్, సంఘ మాజీ ఉపాధ్యక్షుడు కూర కోటేష్, మాజీ డైరెక్టర్లు గూడ రాజిరెడ్డి, మెట్టు నోమారెడ్డి, రయిూస్ అహ్మద్, గూడెపు శ్రీనివాస్, నాయకులు గుండా పాపారావు, బెజ్జంకి డిగంబర్, మంథని విజయ్ కుమార్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, రైతులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశాఖ మంత్రినీ కలిసిన గుజ్జుల మహేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన ఆరోగ్య శాఖ ఇంచార్జి మంత్రి దామోదర రాజనర్సింహాను హైదరాబాదులోని వారి నివాస%శీ%లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడంజరిగింది. అనంతరం తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధికి సహకరించాలని కోరగా సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ తలకొండపల్లి మండల మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్, బత్తుల మల్లేష్ గౌడ్, చినుకుంట్ల జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూములు వేలం ఆపాలి



**అగ్నిధారన్యూస్,( రామగుండం)** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం లోని రానాపురం కన్నాల అందుగులపల్లి గ్రామాలలోని పలువురి రైతుల భూములను కేడీసీసీ బ్యాంకువారు వేలం వేయడం సరికాదని, వెంటనే ఆపాలని తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు అండగా ఉండాల్సిన పాలకులు, ప్రభుత్వ అధికారులు రైతుల భూములను వేలం వేయడం బాధాకరమన్నారు. వెంటనే మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయ రమణారావు, జిల్లా కలెక్టర్లు జోక్యం చేసుకొని బాధిత రైతులకు న్యాయం చేయాలని కోరారు. లేనియెడల ప్రజా సంఘాలను కలుపుకొని రైతు సంఘం ఆధ్వర్యంలో న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

# స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ రమ సురేష్ రెడ్డి



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని పట్టణంలోని కాకతీయ పాఠశాలలో విద్యార్థులతో మున్సిపల్ చైర్ పర్సన్ రమ విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ....మహాత్మా గాంధీ పరిశుద్ధమైన ఆరోగ్యవంతమైన భారతం ఆవిష్కరించాలన్నది నిజం చేసి చూపించాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ సూపరిండెంట్ మనోహర్,కౌన్సిలర్లు వికే రవి, విజయలక్ష్మి కాకతీయ స్కూల్ ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి, స్టాఫ్ పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ చైర్మన్,డైరెక్టర్లను సన్మానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలి తోపాటు పలువురు డైరెక్టర్లను శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి క్యాంపు కార్యాలయంలో శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, డైరెక్టర్లు వీరపాగ ఆంజనేయులు, నరసింహనాయుడు, మోతె రాములు, రామకోటి, రామన్ గౌడ్ లు తమకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించినందుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన ఈ గురుతర బాధ్యతను ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నదాతలకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా సేవలందిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయ డైరీ నూతన అధ్యక్షుడిగా కంకల శ్రీశైలం




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామంలో విజయ డైరీ పాల రైతుల సమక్షంలో సహకార సంఘం నూతన కార్యవర్గం (కమిటీని) ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా క%శీ%కల శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా పల్చ రామచంద్రయ్య తో పాటు డైరెక్టర్లను ఎన్నుకోవడం జరిగింది.అనంతరం వారిని శాలువాలతో సన్మానం చేయడం.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు క%శీ%కల శ్రీశైలం మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న పాల బిల్లుల సమస్యను తీర్చుడానికి కృషి చేస్తానన్నారు, సంఘాన్ని అభివృద్ధి దిశలో తీసుకు వెళ్లడానికి ప్రతి ఒక్కరూ సహకరించలని సహకార సంఘం నుంచి లభించే సౌకర్యాలను పాడి రైతులకు సక్రమంగా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తలసాని కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్, సునీత వెంకట్ రెడ్డి, వట్టేపు కృష్ణయ్య, విజయ డైరీ మాజీ అధ్యక్షుడు పురం రామిరెడ్డి, రైతులు ఆవ రామ చంద్రయ్య, పాపయ్య, సుల్తాన్, మల్లారెడ్డి, ఐలెన్,తిరుపతి,మల్లయ్య, బీరయ్య ,రామకృష్ణ, రమేష్, జంగయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగులో ఉన్న పాల బిల్లులు వెంటనే చెల్లించాలి

**రైతు సంఘం నాయకుడు కిషోర్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోని జాతీయ రహదారి పై పాడి రైతులు రోడ్డుపై బైఠాయించి, పాలరైతులు రాస్తారోకో నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు తక్షణమే ఇవ్వాలంటూ నిరసన తెలిపారు. తెలంగాణ పాల రైతుల సంఘం రాష్ట్ర నాయకుడు మన కోసం కిషోర్ రోడ్డుపై పడుకుని నిరసన వ్యక్తం తెలిపారు.రైతులు మాట్లాడుతూ, విజయ డైరీ యాజమాన్యం పాడి రైతులకు బిల్లులు పెండింగ్ లో ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, పాడియావుల పోషణ తో పాటు కుటుంబ పోషణ భారమైంది అన్నారు. విజయ డైరీ యాజమాన్యం ఇప్పటికైనా పెండింగ్ వున్నా పాల బిల్లులలు తక్షణమే ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. మన ప్రాంతీయైన ప్రాంత వాసుడైన ముఖ్యమంత్రి పెండింగ్ లో ఉన్న పాల బిల్లును ఇప్పించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లకు యాజమాన్యం దిగిరాకపోతే డిమాండ్ల సాధనకై ఆమరణ నిరాహార దీక్షకు కూడా దిగుతామని రైతులు హెచ్చరించారు.కార్యక్రమంలో తెలంగాణ పాల రైతుల రాష్ట్ర నాయకుడు మనకోసం కిషోర్, బాలరాజ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం, కాజా పాషా,పర్వతాలు, మల్లేష్, మహేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్, కృష్ణయ్య, తోపాటు అనేకమంది రైతు నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ కు ఎంపికైన ఎంజెపి గురుకుల విద్యార్థినీలు




**విద్యార్థినీలను అభినందించిన ప్రిన్సిపాల్ నాగమణి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో జరగబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కల్వకుర్తి మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే విద్యార్థినిలు లహరి, శ్రీ లేక,వైష్ణవి,అక్షర,ఎంపికయ్యారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగమణి ఆ విద్యార్థులను అభినందించారు అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ, విద్యార్థినీలు అన్ని రంగాల్లో ముందుండాలని క్రీడల్లో విద్యార్థినీల క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని అలాగే రాష్ట్రస్థాయిలో కల్వకుర్తి ఎం జెపి గురుకుల పాఠశాల విద్యార్థినీలను రాష్ట్రస్థాయి లో గుర్తింపు తెచ్చే విధంగా విద్యార్థినీలను తయారు చేస్తామని ప్రిన్సిపల్ నాగమణి, పిడి సింధు, ఉపాధ్యాయులు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల లో చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి కి సన్మానం




**అగ్ని ధార న్యూస్ ( కల్వకుర్తి):** తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డిని కల్వకుర్తి ప్రభుత్వ పాఠశాల లో ఉపాధ్యాయులు సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ,శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడలకు కావాల్సిన ప్రోత్సాహాన్నినికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమం లోఉపాధ్యాయులు శివ,నరేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ సాఫి, ముఖ్బదర్, ఉస్మాన్, హుస్సేన్ పాల్గొన్నారు.

# పోలీసుల కార్టన్ సెర్చ్



గ్రామాన్ని జల్లడ పట్టిన పోలీసులు.

ప్రజల భద్రత కోసమే తనిఖీలు...మద్యానికి మత్తుకు దూరంగా ఉండాలి.

ధ్రువ పత్రాలు లేని ద్విచక్ర వాహనాల గుర్తింపు...మంథని సి ఐ బి.రాజు.

**అగ్నిధారన్యూస్ మంథని :** మంథని మండలం గుంజపడుగు గ్రామంలో శనివారం పోలీసులు కార్టన్ సెర్చ్ నిర్వహించారు.గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి, గ్రామంలోని స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను గుర్తించి చాలా మందికి ఫైన్ వేశారు. యువత గంజాయి ఇతర మతపదార్థాల వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వివరించారు. రామగుండం కమిషనర్ శ్రీనివాసు ఆదేశానుసారం కార్టన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని మంథని సి ఐ బి.రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని ఎస్ ఐ డి. రమేష్, రామగిరి ఎస్ ఐ చంద్రకుమార్, ముత్తారం ఎస్ ఐ నరేష్, పాల్గొన్నారు.

# ఉద్యాన కళాశాలలో కొండ లక్ష్మణ్ బాపూజీ కి ఘన నివాళులు




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని హార్టికల్చర్ కళాశాల మోజెర్లలో ఘనంగా నిర్వహించారు. హార్టికల్చర్ కళాశాల మోజర్ల బోధన,బోధనేతర సిబ్బంది కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.సైదయ్య మాట్లాడుతూ ... కొండా లక్ష్మణ్ బాపూజీ దార్శనికుడని,ప్రజా పోరాట యోధుడు అని, బాపూజీ తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి,మన సమాజాభివృద్ధికి అంకితం చేశారని కొనియాడారు.విద్య,సామాజిక న్యాయం,రాజకీయ సాధికారత పట్ల బాపూజీ నిబద్ధత మన సమాజంలో చెరగని ముద్ర వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, డా.ఆర్.పూర్ణిమ మిశ్రా, డా.షహనాజ్, డా.జె.శ్రీనివాస్, డా.జి.విద్య, శ్రీమతి టి.నవ్యశ్వేత, శ్రీమతి టి.బేబీరాణి, కె.భాస్కర్, బి.చంద్రశేఖర్ బోధనేతర సిబ్బంది మరియు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలి



ఎంఈవో జయరాములు...సెక్టోరల్ అధికారి యుగంధర్.

**అగ్ని ధారన్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం యాపర్ల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల ఉపాధ్యాయులు సమావేశంలో ముఖ్య అతిథులు మండల విద్యాధికారి జయరాములు , సెక్టోరల్ అధికారి యుగంధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు సహకారం అందించడం శుభపరిణామమని అన్నారు. విద్యార్థులు రోజూ పాఠశాలకు వచ్చే విధంగా తల్లిదండ్రులు ప్రయత్నం చేయాలని అన్నారు.ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు కలసి విద్యార్థుల జీవితానికి బంగారు బాటలు వేయాలని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అవార్డు వచ్చినందుకు ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్‌ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ నర్సింహారావు,స్కూల్ హెడ్మాస్టర్ శంకర్ గౌడ్,చైర్మన్ జయమ్మ, రైతు సంఘం నాయకుడు స్వరాజ్యం బాబు రెడ్డి, ఉపాధ్యాయులు, ఈశ్వర్‌రెడ్డి, మైనోద్దిన్, వెంకటేశ్వర్లు,బాలమ్మ, శివాని,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిల్ కలెక్టర్ సస్పెన్షన్

- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.




**అగ్నిధార న్యూస్ మంథని :** అవినీతి ఆరోపణ నేపథ్యంలో మంథని మున్సిపాల్టీలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న రాజును సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.మంథని పట్టణ నివాసి సయ్యద్ అఫ్రోజ్ హుస్సేన్ సెప్టెంబర్ 19, 2024 నాడు బిల్ కలెక్టర్ రాజు అవినీతికి పాల్పడుతున్నట్లు ఫిర్యాదు చేస్తూ దరఖాస్తు సమర్పించారు.ఇంటి పన్ను 50 వేలు పెండింగ్ ఉన్న నేపథ్యంలో పునః పరిశీలించే అంశంలో బిల్ కలెక్టర్ ను ఫిబ్రవరి 2024 నెలలో సయ్యద్ అఫ్రోజ్ హుస్సేన్ సంప్రదించగా 25 వేల రూపాయలు చెల్లించాలని చెప్పారని, 14 వేల రూపాయల నగదు, ఫోన్ పే ద్వారా 11 వేలు చెల్లించిన తర్వాత ఇంటి పన్ను రసీదు కోరగా, 647 రూపాయలకు మాత్రమే ఇంటి పన్ను రసీదు అందించారని ఫిర్యాదులో సయ్యద్ అఫ్రోజ్ హుస్సేన్ తెలిపారు. సయ్యద్ అఫ్రోజ్ హుస్సేన్ ఫిర్యాదు, అందుబాటులో ఉన్న ఆధారాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ బిల్ కలెక్టర్ ను సస్పెండ్ చేయాలని నిర్ణయించారు.సస్పెన్షన్ కాలంలో బిల్ కలెక్టర్ మంథని హెడ్ క్వార్టర్ అనుమతి లేకుండా వదిలి వెళ్ళవద్దని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**అగ్నిధార న్యూస్ కామన్పూర్ :** కమాన్పూర్ మండల కేంద్రంలో పద్మశాలి సేవా సమితి మంథని నియోజకవర్గ కన్వీనర్ తాటికొండ శంకర్ గారి ఆధ్వర్యంలో జరిగిన కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి కార్యక్రమం ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాలు సేవలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని పార్టీ నా నాయకులు అన్ని కుల సంఘ నాయకులు కొండా లక్ష్మణ్ బాబుజీ చేసిన సేవలు కొనియాడినారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రామ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొమ్మగాని అనిల్ నీలం శ్రీనివాస్ బీసీ సంఘం మండల ఉపాధ్యక్షుడు తోట రాజ్ కుమార్ కాంగ్రెస్ సీనియర్ నాయకులకు కుక్క రవీందర్ చత్రపతి శివాజీ వ్యవస్థాప ఎలా బోయిన రామ్మూర్తి అధ్యక్షులు జంగపల్లి శ్రీనివాస్ ఆటో యూనియన్ అధ్యక్షులు మొట్ట నరసయ్య మాజీ వార్డు సభ్యులు దాసరి రామచంద్రం సుంచు శ్రీనివాస్ కాసరవి బొంపల్లి మల్లేష్ తాటి పెల్లి శ్రీనివాస్ మట్ట రాజయ్యపవన్ కళ్యాణ్ కందులనరసయ్య సాగర్ల పవన్ తదితరులు పాల్గొన్నారు



# జ్వర పీడిత గ్రామాల్లో హెల్త్ క్యాంప్ లు



. గర్భిణీ మహిళలకు సంపూర్ణ వైద్య సేవలను అందించాలి

. పీ.హెచ్.సి పరిధిలో 100శాతం గర్భిణీ స్త్రీల నమోదు చేయాలి

. 102 వాహనాల ద్వారా గర్భిణీ స్త్రీలు పరీక్షల తరలింపు.

. గర్భిణీ మహిళలకు అందే వైద్య సేవల పై సమీక్ష .


. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, సెప్టెంబర్-21:** జిల్లాలో ఉన్న ప్రతి గర్భిణి మహిళకు సంపూర్ణమైన వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులలో సమర్థవంతంగా అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గర్భిణీ మహిళలకు అందే వైద్య సేవల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...జిల్లాలోని కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భిణీల నమోదు తక్కువగా ఉందని, పరిశీలించుకుని ప్రతి గర్భిణీ స్త్రీ 100శాతం రిజిస్టర్ అయ్యేలా చూడాలని, గర్భిణీ స్త్రీలు నమోదు కొరకు ఎల్.ఎం.పి లిస్ట్, నవ దంపతుల లిస్ట్ ప్రిపేర్ చేసి వారిని ట్రాక్ చేయాలని కలెక్టర్ సూచించారు.గర్భిణీ మహిళల జాబితా ప్రతి సూపర్వైజర్ వద్ద ఉండాలని, గర్భిణీ స్త్రీలను సూపర్ వైజర్ మానిటరింగ్ చేయాలని, బర్త్ ప్లాన్ రూపొందించుకొని ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, కనీసం 80 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరగాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న 102 వాహనాలను ఉపయోగించుకొని గర్భిణీ స్త్రీలను పరీక్షలకు పంపాలని, ఏ రోజు ఏ గర్భిణి మహిళలను పరీక్షలకు తీసుకు రావాలో జాబితా తయారు చేసుకోవాలని, ఆ జాబితా ప్రకారం గర్భిణీ స్త్రీలకు తగు పరీక్షలు నిర్వహించుటకు మాత శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం నందు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఎం.ఎల్.హెచ్.పి, హై రిస్క్ గర్భిణి కేసులను నెల ముందుగానే ఫాలో అప్ చేస్తూ అవసరమైన సమయంలో వెంటనే 108 వాహనంలో మాత శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రానికి తరలించేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీ డెలివరీ అయిన వారికి ప్రత్యేక ఏసీ రూములు (రూసుము చెల్లించే) ఉన్నాయని, అవసరమైన వారు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

విధి నిర్వహణలో సూపర్వైజర్లు సమయపాలన పాటించాలని, ఫీల్డ్ యందు డ్యూటీ సమయం ముగిసే వరకు ఉండాలని, సీనియర్ సూపర్వైజర్లు కూడా మెడికల్ అధికారి సూచనలు పాటించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఆరోగ్య కేంద్రం నందు అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రణాళిక రూపొందించి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఫీవర్ సర్వేలో ఎక్కువ జ్వరాలు నమోదైన గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి సహకారంతో ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, వైరల్ జ్వరాల నివారణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఎడిపిహెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్న, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వాణిశ్రీ, సూపర్వైజర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులే మార్గదర్శకులు




గంగవరం రామకృష్ణారెడ్డి

**అగ్నిధారన్యూస్, వనపర్తి జిల్లా :.** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఏకే కమ్యూనిటీ భవనంలో వనపర్తి జిల్లా సమాచార హక్కు చట్టం అధ్యక్షుడు గంగవరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మహనీయులను మనము మార్గదర్శకులుగా భావించి మనం వారి బాటలో నడవాలని అన్నారు. సెప్టెంబర్ 21 ఇద్దరు మహనీయులు గుర్తుకొస్తారని వారిలో ఒకరు మహాకవి గురజాడ అప్పారావు దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులు అని ప్రజల్లో సాంఘిక అంశాల గురించి చైతన్యం చేసిన ఒక గొప్ప కవి, హేతువాది, తన కవితల ద్వారా కుల మత భేదాలు లేకుండా మనుషులంతా ఒక్కటే అన్న భావాలను ప్రజల్లో ఇమ్మడింప చేశారని, మన విజ్ఞానం అభివృద్ధి చెందక ముందే ఇప్పుడు నడుస్తున్న విజ్ఞానాన్ని ఆనాటి కవులు వారి కవిత రూపంలో ప్రజలకు తెలియజేసి మనందరికీ మార్గదర్శకులుగా ఉన్నారని రామకృష్ణారెడ్డి అన్నారు. ఇక ఇదే రోజు మన తెలంగాణ గాంధీ గా పేరుపొందిన కొండా లక్ష్మణ్ రావు బాపూజీ వర్ధంతి అని వారి ఇరువురి చిత్రపటాలకు మాలధరణ చేశారు.తెలంగాణ ఉద్యమానికి ఆదిగురువు,తెలంగాణ కు నిలువుటద్దం కొండా లక్ష్మణ్ బాపూజీఅని,తెలంగాణ రాష్ట్ర సాధననే లక్ష్యంగా ఉద్యమించి, తెలంగాణ గాంధీగా పేరు తెచ్చుకున్నారని రామకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్యభూమిక పోషించారని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఉపసభాపతిగా,మంత్రిగా పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రిపదవి త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఆయన వెంట సుధాకర్ రెడ్డి రామ్ రెడ్డి లు పలువురు పూర్వ విద్యార్థులు ఉన్నారు.

# ఇద్దరు ఉపాధ్యాయుల సస్పెన్షన్

జిల్లా విద్యాశాఖ అధికారి సి.హెచ్.వి.ఎస్. జనార్దన్ రావు.




**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, సెప్టెంబర్-21:** కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు స్కూల్ అసిస్టెంట్ లను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సి.హెచ్.వి.ఎస్. జనార్దన్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పి.సదానందం (ఇంగ్లీష్ ), అబ్దుల్ ఖాదరీ (బయో సైన్స్) అనే స్కూల్ అసిస్టెంట్లను 6వ తరగతి చదువుతున్న బాలికలతో తప్పుగా ప్రవర్తించిన కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ఈర్ల స్వరూప

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం.**

**సహకరించిన ఎమ్మెల్యే విజయ రమణారావు.**

**కృతజ్ఞతలు తెలిపిన చైర్ పర్సన్ ఈర్ల స్వరూప సురేందర్, డైరెక్టర్లు.**



**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి:** పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా, ఈర్ల స్వరూప సురేందర్,ను నియమిస్తూ శుక్రవారం రోజు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్ పర్సన్స్ తో పాటు వైస్ చైర్మన్ డైరెక్టర్ ల నియామక ఉత్తరాలు జారీ చేసింది. ఆ వివరాలుకూర మల్లా రెడ్డి, (వైస్ చైర్మన్)/( కాసులపల్లి),డైరెక్టర్ సోమ చంద్రయ్య, (రాగినేడు)మాదగోని శ్రీనివాస్, (గుర్రాంపల్లి)కొలిపాక కనకయ్య (కనగర్తి)వేగొళపు పెద్ద రాజేశం, (తుర్కల మద్దికుంట) పిట్టల కొమురయ్య, (పిట్టల ఎల్లయ్యపల్లి/ కంగర్తి) గౌసేమియా, (అందుగులపల్లి) గోపతి సదానందం, (ఓదెల),కొల్లూరి రాంచంద్రం, (కొలనూరు),తిప్పరపు ప్రభాకర్, (గూడెం) సరోత్తం రెడ్డి, (పెద్ద బొంకూర్) ఎడ్ల మహేందర్, (పెద్దపల్లి) తమ నియామకానికి అన్ని విధాల సహకరించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు కు చైర్ పర్సన్ ఈర్ల స్వరూప సురేందర్, మార్కెట్ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఈర్ల స్వరూప, సురేందర్ మాట్లాడుతూ... తనపై ఎంతో నమ్మకంతో అవకాశం కల్పించిన ఎమ్మెల్యే ఆశయాలకు అనుగుణంగా ఆయన మార్గదర్శకత్వంలో, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధితో పాటు, రైతుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

# హత్య కేసులో నిందితుడి అరెస్ట్

**హత్య కేసులో ఏ1 నిందితున్ని అరెస్ట్.**

**పరారీలో మరో ఇద్దరు నిందితులు.**

**గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు.**

**వివరాలు వెల్లడించిన పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ.**

**అగ్నిధారన్యూస్, పెద్దపల్లి క్రైమ్:**రెండు రోజుల క్రితం పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో పట్టపగలే జరిగిన హత్య కేసు మిస్టరీని పోలీసులు సేదించారు. శనివారం రోజు పెద్దపల్లి ఏసీపీ కార్యాలయ ఆవరణలో పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ ప్రెస్ మీట్ నిర్వహించి హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

నిందితుని వివరములు:కలవేన లక్ష్మయ్య తండ్రి ఓదెలు, వయస్సు 60 సం. లు, ముదిరాజ్, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయ్ కొత్తపల్లి పెద్దపల్లి మండల%శీ.%నేర వివరములు : పిర్యాది కలవేన సాయి కృష్ణ, తండ్రి రాజేశం, వయసు:30 సం.లు, ముదిరాజ్, వ్యవసాయం కొత్తపల్లి తండ్రి అయిన మృతుడు కలవేన రాజేశం తండ్రి: లచ్చయ్య, 68 సం.లు, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి కొత్తపల్లిని భూవివాదాలు మనసులో పెట్టుకొని తేది: 19.09.24 రోజున మధ్యాహ్నం సుమారు 12:30 నుండి 1:00 మధ్యలో ప్రాంతంలో తన పొలం దగ్గర మోటార్ సైకిల్ పెట్టి పనులు చూసుకుని తిరిగి ఇంటికి వెళ్ళు క్రమంలో మోటార్ సైకిల్ దగ్గరికి వచ్చి స్టార్ట్ చేసుకుని వెళ్ళు క్రమంలో నిందితుడైన కలవేన లక్ష్మయ్య తండ్రి: ఓదెలు, 60 సంవత్సరాలు రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి అనునతడు ఇతని ఇద్దరు తమ్ముళ్ల కలవేన మల్లయ్య రాజయ్య లు కలిసి గొడవ పెట్టుకొని పథకం ప్రకారం కర్రతో వెనుక నుండి తలపై కొట్టి చంపినారని ఫిర్యాదు.

దానితో ఎస్ ఐ, లక్ష్మణ్ రావు కేసు నమోదు చేయగా, ఆతర్వాత కేసు దర్యాప్తులో భాగంగా పెద్దపల్లి సీఐ, ప్రవీణ్ కుమార్ కేసు ను దర్యాప్తు చెయ్యడం జరిగింది. కుటుంబ సభ్యుల సాక్షులను విచారించి నిందితుడిని తేది: 19.09.2024




నాడు మద్యాహ్నం కొతపల్లి గ్రామంలో అతని ఇంటి వద్ద పట్టుకోవడం జరిగింది శుక్రవారం రోజు రిమాండ్ కు పంపడం జరుగుతుంది.

నేరం చేసిన విధానం..నేరస్తుడైన కలవెన లక్ష్మయ్య రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి ఇతని సొంత గ్రామం కొత్తపల్లి ప్రస్తుతం తన భార్య, కూతురు, ఇద్దరు కొడుకులు తో కలిసి మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం తీగల్పహాడ్ లో ఉంటున్నారు. ఇతనికి ఇద్దరు తమ్ముళ్ళు కలవేన రాజయ్య మల్లయ్య వీరు కొత్తపల్లి గ్రామంలోనే ఉంటూ వ్యవసాయం చేసుకొని జీవిస్తూ ఉంటారు. వీరికి ముగ్గురికి కొత్తపల్లి గ్రామంలో పలు సర్వే నెంబర్లు వ్యవసాయ భూములు కలవు. వీరికి పాలివారైనా మృతుడు కలవేన రాజేశం రైల్వే రిటైర్డ్ ఉద్యోగి ఇతనికి కూడా వీరి పక్కనే వ్యవసాయ భూములు ఇల్లు కలవు. గత 15 సంవత్సరాల నుండి వీరికి ఈ భూముల సరిహద్దుల విషయంలోనూ ఇంటి దగ్గర భూములు సరిహద్దుల విషయంలోనూ పలు వివాదాలు నడుస్తున్నవి. చాలాసార్లు పెద్ద మనుషులలో పంచాయతీలు అయినవి కోర్టులో కూడా కేసులు నడుస్తున్నవి. అయినప్పటికీ మీరు వివాదం అలాగే ఉంది. ఈ క్రమంలో కలవెన లక్ష్మయ్య మరియు ఇతని ఇద్దరు తమ్ముళ్ళు, కలవెన రాజేశంపై కక్ష పెంచుకొని ఈ భూ వివాదాలు వారికి అనుకూలంగా మార్చుకోవడం కోసం కేసుల నుండి ఉపశమనం పొందడం కోసం అతన్ని అడ్డు లేకుండా చేసుకుంటేనే వీరి సమస్యలు పరిష్కారం అవుతాయని భావనతో ఎలాగైనా అతన్ని చంపాలని కుట్ర పన్ని, అవకాశం కోసం ఎదురుచూస్తుండగా తేదీ 19.9.24 రోజున లక్ష్మయ్య తన తల్లి కి మందులు తీసుకొద్దామని కొత్తపల్లికి రాగా అదే రోజు మృతుడైన రాజేశం తనతో వివాదమున్న కలవేన రాజయ్య భూమి దగ్గర కొలిపిస్తున్నాడని సమాచారం తెలుసుకొని వీరు ముగ్గురు అన్నదమ్ములు కలుసుకొని ఇదే అదునుగా భావించి రాజేశం తన భూమికి దగ్గరలో ఉన్న రోడ్డుపైన మోటార్ సైకిల్ పార్కింగ్ చేసి తన పొలం పనులు చూసుకొని తిరిగి వస్తుండగా, వీరు ముగ్గురు అన్నదమ్ములు మాటు వేసి పథకం ప్రకారం రాజేశంతో వాగ్వివాదం చేసుకొని ముందే ఏర్పాటు చేసుకున్న కర్రతో లక్ష్మయ్య వెనుకవైపు నుండి తలపై కొట్టగా బండి పై నుండి కింద పడిన రాజేశం ను అదే కర్రతో తలపై పలుమార్లు లక్ష్మయ్య , మల్లయ్య ఇద్దరు కలిసి కొట్టగా మృతుడు అక్కడికక్కడే మరణించినాడు. వెంటనే లక్ష్మయ్య మల్లయ్య, రాజయ్య ముగ్గురు అక్కడి నుండి పారిపోయినారు.తేది 20.09.2024 నాడు నమ్మదగిన సమాచారం మేరకు మధ్యాహ్నం నేరస్థుడు లక్ష్మయ్య కొత్తపల్లి గ్రామంలోని తన ఇంటి వద్దకు వచ్చినాడని తెలిసి సిఐ ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో వెళ్లి లక్ష్మయ్యను పట్టుకొని పంచ సమక్షంలో విచారించగా అతను భూ వివాదాలు మనసులో పెట్టుకొని తన తమ్ముళ్ళతో కలిసి రాజేషంను చంపినట్లు నేరం ఒప్పుకున్నాడు. అతని వద్ద నుండి నేరం చేయడానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ కర్రను అతని రక్తపు బట్టలు స్వాధీనం చేసుకోవడం జరిగింది అన్నారు. ఈ కేసులో కలవేన రాజయ్య, మల్లయ్య లు పరారీలో ఉన్నారు అని తెలిపారు. కేసు విచారణలో వారి పట్టుబడిన అనంతరం కేసు పూర్తి వివరాలు తెల్పాల్సి ఉంది.సాక్ష్యాధారాలను సేకరించి కేసును ఛేదించి నిందితుని పట్టుకున్న పెద్దపల్లి సీఐ ప్రవీణ్

# సహకార స్ఫూర్తిని కొనసాగించిన దార్శనీకుడు సత్యనారాయణ రెడ్డి

**-సత్యనారాయణ రెడ్డి సంతాప సభలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**మంథని :** సహకార సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ సహకార స్ఫూర్తిని కొనసాగించిన దార్శనీకుడు మాదాడి సత్యనారాయణ రెడ్డి అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శనివారం మంథని సహకార సంఘం కార్యాలయంలో సహకార సంఘం మాజీ చైర్మన్, కెడిసిసి బ్యాంక్ కరీంనగర్ ఉపాధ్యక్షుడు మాదాడి సత్యనారాయణ రెడ్డి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ప్రస్తుత, గత పాలకవర్గ సభ్యులు సత్యనారాయణ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, సత్యనారాయణ రెడ్డి ఎస్సారెస్పి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ గా పనిచేసి కాలువ లైనింగ్ పనులు చేపట్టి మంథని ప్రాంతంలోని టేలెండ్ ప్రాంతాలకు నీరందించిన ఘనత సత్యనారాయణదేనని అన్నారు. రాజకీయాల్లో చాలా అరుదుగా ఉంటూ ఒక విలక్షణమైన వ్యక్తిత్వం కలిగిన నాయకుడు సత్యనారాయణ రెడ్డి అని ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన సమయంలో మాట్లాడిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో సింగిల్ విండో చైర్మన్, కెడిసిసి బ్యాంక్ ఉపాధ్యక్షులుగా ఎన్నికై మంథని ప్రాంత రైతులకు సంఘం ద్వారా వివిధ రకాల రుణాలు అందించడం జరిగిందని అన్నారు. అంతేగాకుండా పెంకుటిల్లులో ఉన్న సంఘ కార్యాలయానికి సత్యనారాయణ రెడ్డి, అప్పటి పాలకవర్గం సమిష్టి కృషితో పక్కా భవన నిర్మాణం కోసం డిసిఎంఎస్ భూమిని అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి కార్యాలయ భవన నిర్మాణం, గోదాం నిర్మాణం చేపట్టారని అన్నారు. అంతేగాకుండా వైఎస్ రాజశేఖర్ రెడ్డి హాయాంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారం తో సహకార సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లు నిర్వహించడానికి కేంద్రాల మంజూరు తీసుకువచ్చి విజయవంతంగా నిర్వహించారన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో కూడా రైతులకు



ఎరువుల కొరత లేకుండా తీర్చిన ఘనత సత్యనారాయణ రెడ్డి దని అన్నారు. అలాగే సత్యనారాయణ రెడ్డి హాయాంలో వెంకటాపూర్ లో గోదాం నిర్మాణం కోసం భూమి కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. సత్యనారాయణ రెడ్డి స్ఫూర్తిని తమ పాలకవర్గం కొనసాగిస్తూ రైస్ మిల్లర్ల దోపిడి నుంచి రైతులను కాపాడేందుకు నాగారం గ్రామ శివారులో రైస్ మిల్లు నిర్మాణానికి భూమి కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. వివిధ శాఖాపరమైన అనుమతులు రాగానే రైస్ మిల్లు నిర్మాణం చేపట్టి కస్టమ్ మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి సరఫరా చేస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత, గత పాలకవర్గ సభ్యులు సత్యనారాయణ రెడ్డితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముందుగా రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమాసురేష్ రెడ్డి,సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి-మొండయ్య, దేవళ్ల విజయ్ కుమార్, మాజీ జెడ్పీటీసీ మూల సరోజన, ఏఎంసి మాజీ చైర్మన్లు అజీంఖాన్, ఆకుల కిరణ్, సంఘ మాజీ ఉపాధ్యక్షుడు కూర కోటేష్, మాజీ డైరెక్టర్లు గూడ రాజిరెడ్డి, మెట్టు నోమారెడ్డి, రయాస్ అహ్మద్, గూడెపు శ్రీనివాస్, నాయకులు గుండా పాపారావు, బెజ్జంకి డిగంబర్, మంథని విజయ్ కుమార్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, రైతులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసీల ఆరోగ్య కష్టాలు అంతా కాదు

**రవాణా సౌకర్యాలు కరువు ఆర్థిక ఇబ్బందులు**

**మృతి చెందినా హాస్పటల్ నుండి ఇంటికి చేరడం గగనమే**

**ఇల్లందు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలోని అడవి రామవరం గ్రామం. గ్రామానికి చెందిన మడకం ఉంగయ్య అనారోగ్యంతో ఉండడంతో భార్య బైక్ పై ఆళ్ల పెల్లి తీసుకొని వచ్చిన ది. అక్కడినుండి కొత్తగూడెం వైద్యశాలకు అంబులెన్స్ ద్వారా తీసుకెళ్లారు, అక్కడ పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉంది వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కి రిఫర్ చేశారు. చతిస్గడ్ నుండి వలస వచ్చి అడవి రామవరం లో జీవిస్తున్న కుటుంబానికి తెలుగు మాట్లాడడం రాకపోవడం వరంగల్ పరిసరాలు తెలియకపోవడంతో ఉంగయ్య భార్య దిక్కుతో చని స్థితిలో ఉండి ఏడుస్తుండడంతో స్థానిక వ్యక్తి గమనించి విషయం తెలుసుకున్నాడు. వరంగల్ వెళ్లను ఇంటికి తీసుకెళ్తాను అనడంతో ఆ వ్యక్తి ఆటో మాట్లాడి అడివి రామవరం తీసుకెళ్తున్నారు, మార్గమధ్యంలోని అటవీ ప్రాంతంలో ఉంగయ్య మృతి చెందాడు. ఆటో వ్యక్తి అడవి రామవరం తీసుకెళ్లా నని మర్కోడు గ్రామంలో దించి వెళ్ళాడు. దిక్కు తోచని స్థితిలో మర్కోడు గ్రామంలోని గ్రామపంచాయతీ ముందు సిమెంటు గద్దెపై పడుకోబెట్టి ఏడుస్తుండడంతో స్థానికులు గమనించి పోలీసులకి సమాచారం అందించారు. స్పందించిన స్థానిక ఎస్సై గ్రామపంచాయతీ ట్రాక్టర్లు ద్వారా అడవి రామవరం చేర్చారు. గిరిజన ప్రాంతాలు వైద్య సదుపాయాలు రవాణా మార్గాలు లేక ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎంతోమంది తమ విలువైన ప్రాణాలను పోగొట్టు కుంటున్నారు

## యమ ధర్మరాజుకి పూజలు

**ధర్మపురి :** నవ నరసింహ క్షేత్రాలలో ఒకటైన జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి అనుబంధ దేవాలయం శ్రీ యమధర్మరాజు ఆలయంలో భరణి నక్షత్రం సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం, మన్యసూక్తం,ఆయుష్యసూక్తంతో అబిషేకం , ఆయుష్మ హోమం హరతి మంత్రపుష్పం ఇత్యాది ప్రత్యేక పూజలు నిర్వహించారు...ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు...ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున స్వామివార్లను దర్శించుకున్నారు.

## స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో పాల్గొని చెత్తను ఎత్తిన జిల్లా కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవి పల్లి మండలం రామచంద్ర ఆర్ట్సుడసైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ క్రీడాకారులు, ఎన్సీసి, ఎన్ ఎస్ ఎస్ వాళ్ళతో కలిసి మెగా శ్రమదానం నిర్వహించారు. చెత్తను తొలగించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. చెత్తను సేకరించడానికి సంచులు ఎలా వాడాలో తెలిపారు. క్రీడాకారులు, విద్యార్థులు శ్రమదానం కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని భాద్యతలు పెంచుకోవాలని తెలిపారు. తడి చెత్త పొడి చెత్తను వేరు చేయడం పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లాలో ప్రతి క్రీడలో క్రీడాకారులు రాణించాలని అన్నారు.

## సాగర్ ఎడమకాలువకు నీళ్లు విడుదల చేయాలని ధర్నా

**అధికారుల నిర్లక్ష్యం.. ఎండుతున్న పంటలు**

**ఖమ్మం :** అధికారుల నిర్లక్ష్యం కారణంగా నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలోని పంటలు ఎండి పోతున్నాయని, వెంటనే సాగునీళ్లు విడుదల చేయాలని సిపిఎం,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయమై రైతు సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి ఎన్ఎస్పీ డివిజన్ కార్యాలయం ఎదుట నాయకులు ధర్నా చేశారు. సిపిఎం పార్టీ కార్యాలయం నుంచి ఎన్ఎస్పి కార్యాలయం వరకు ప్రదర్శనగా వచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 20 రోజుల క్రితం సాగర్ కాలువకు గండి పడితే అధికారులు నిర్లక్ష్యంతో ఇంకా గండి పూడ్చలేదన్నారు.దీంతో పాలేరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఉన్న లక్షల ఎకరాల పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. ఎండిన పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏఈ నరేష్ స్పందించారు. నేటి నుంచి నీళ్లు విడుదల చేస్తామని పాలేరు డివిజన్ ఇంజినీర్ మన్మధరావు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమంలో గుడవర్తి నాగేశ్వరరావు,రాంరెడ్డి, ఏటుకూరి రామారావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనంలో డెలివరి? తల్లిబిడ్డలు క్షేమం

**సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా మఠం పల్లి మండలం కేంద్రానికి చెందిన వుండేటి ఇందు 108 వాహనం లో ఆడబిడ్డకి జన్మనిచ్చింది.తెల్లవారి జామున 4 గంటల సమయంలో నొప్పులు రావడం తో 108కి ఫోన్ చేసారు.108 వాహనం లో హుజుర్ నగర్ ఏరియా ఆసుపత్రి కి తీసుక వస్తుండగా మార్గం మధ్యలో నొప్పులు ఎక్కవ రావడంతో డెలివరీ అయినది.ఏరియా ఆసుపత్రి కి వచ్చిన తరవాత డాక్టర్ చూసి తల్లి, బిడ్డ ఆరోగ్యం బాగుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈఎంటీ ముత్తయ్య మాట్లాడుతూ..తెల్లవారి జామున నొప్పులు రావడం తో 108కి ఫోన్ చేసారు.ఫోన్ వచ్చిన వెంటనే మఠం పల్లి వెళ్లడం జరిగింది.108 వాహనం లో తీసుకొని హుజుర్ నగర్ ఏరియా ఆసుపత్రి కి వస్తుండగా మార్గ మధ్యలో పాప బయటకు నార్మల్ డెలివరీ జరిగింది.ఏరియా ఆసుపత్రి కిలోమీటర్ దూరంలోనే డెలివరీ అయినది.ఆసుపత్రి కి వచ్చిన తరవాత డాక్టర్ చూసి తల్లి, బిడ్డ ఆరోగ్యం బాగుందని తెలిపారు

## అంకిరెడ్డిపల్లి జడ్పీ హై స్కూల్ విద్యార్థులు, మహిళల రక్షణకు ఉన్న చట్టాల అవగాహన



**సిద్దిపేట :** విద్యార్దులు అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు. నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది. సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ అన్నారు. , మాట్లాడుతూ. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అంకిరెడ్డిపల్లి జడ్పీ హై స్కూల్ లో విద్యార్థులు, మహిళల రక్షణకు ఉన్న చట్టాల అవగాహన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. విద్యాసాగర్ మాట్లాడుతూ సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, గూగుల్ పే ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, బ్యాంకు అధికారులు ఎవరూ మన వివరాలు ఎప్పుడు కూడా అడగరు, బ్యాంకు ఖాతా ఓకే ఓపెన్ చేసేటప్పుడే మన ఆధార్ కార్డు పాన్ కార్డు అన్ని వివరాలు ఐడి ప్రూఫ్ తీసుకొని మనకు అకౌంట్ ఇస్తారు, వాళ్లు ఎప్పుడు కూడా ఆ వివరాలు అడగరు, ప్రతి ఒక్కరూ ఇది గమనించాలి. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్ ను బ్లాక్ చేయాలి. ఫైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ మీ బంధువులు కానీ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని మరియు,100, 8712667434 పోన్ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ గోపాల్ రెడ్డి, అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ 'దేవర' నుంచి మరో ట్రైలర్?

నందమూరి అభిమానులతో పాటు మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం దేవర. టాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'అరవింద సమేత వీర రాఘవ' వంటి బ్లాక్ బస్టర్ తరువాత ఎన్టీఆర్ సోలోగా వస్తుండటంతో ఈ మూవీపై ఇటు టాలీవుడ్‌తో పాటు పాన్ ఇండియా వైడ్‌గా భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేయగా.. రికార్డు వ్యూస్‌తో యూట్యూబ్‌లో దూసుకుపోతుంది. అయితే ఈ సినిమా నుంచి మరో ట్రైలర్‌ను విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను సెప్టెంబర్ 22న మేకర్స్ భారీ ఎత్తున్న ప్లాన్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వేడుకలోనే చిత్రబృందం రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఇండియన్ టాప్ దర్శకులు రాజమౌళితో పాటు త్రివిక్రమ్, సలార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ రాబోతున్నట్లు తెలుస్తుంది. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్న ఈ చిత్రంకు అనిరుధ్ సంగీతం అందిస్తున్నాడు.




## ఓటీటీలోకి నాని సరిపోదా శనివారం

నేచురల్ స్టార్ నాని నటించిన తాజా చిత్రం 'సరిపోదా శనివారం' గత నెల 29న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. సినిమా రిలీజ్ అయిన 20 రోజుల్లోనే ఏకంగా రూ.100 కోట్ల క్లబ్‌లోకి చేరింది. దీంతో ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడొస్తుందా అని అభిమానులు తెగ ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ చిత్రం ఓటీటీ డేట్ ఫిక్స్ అయ్యింది. ఈ నెల 26న (సెప్టెంబర్) ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఈ చిత్రం ప్రసారం కాబోతోంది. ఈ విషయాన్ని నెట్‌ఫ్లిక్స్ ఇండియా ఎక్స్ వేదికగా ప్రకటించింది. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించింది. నాని 31గా వచ్చిన ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహించగా.. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో ఈ సినిమా తెరకెక్కించింది. గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటించగా.. కోలీవుడ్ స్టార్ యాక్టర్ ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటించాడు. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. సూర్య కి చిన్నప్పటి నుంచి విపరీతమైన కోపం. తన కోపం కారణంగా రోజూ గొడవలే. సూర్య కోపం తగ్గించడానికి తల్లి ఓ ప్రామిస్ తీసుకుంటుంది. 'వారంలో శనివారం మాత్రమే కోపం చూపించాలి. మిగిలిన రోజులు సైలెంట్ గా వుండాలి' ఇదీ ఆ ప్రామిస్. దీని ప్రకారం కేవలం శనివారం రోజే తన కోపాన్ని చూపిస్తుంటాడు సూర్య. తనకి కోపం తెప్పించిన వారి పేరుని చిత్రగుప్తుడిలా ఓ డైరీలో రాసి, శనివారం యముడిలా దండిస్తాడు. కట్ చేస్తే.. దయానంద్ (%ాజీ ాబతీఝు%) జాలి కనికరం లేని పోలీస్ ఇన్స్పెక్టర్. తన అన్నయ్య కూర్మానంద్ (%వీబతీఝుశ్రీఱ ాప్తుతీఝు%)తో తనకు ఆస్తి గొడవలు వుంటాయి. ఎలాగైనా అన్నయ్య ఆస్తిని చేజిక్కించుకోవాలని చూస్తుంటాడు. తన కోపాన్ని సోకులపాలెం అనే ఊరి వాళ్ల మీద చూపిస్తుంటాడు. కోపం వచ్చినప్పుడల్లా ఆ ఊరిలో ఎవరినో ఒకరిని పట్టుకొని తప్పుడు కేసులు బనాయించి దారుణంగా కొడుతుంటాడు. అలాంటి దయ పేరుని సూర్య తన డైరీలో రాసుకుంటాడు. తర్వాత ఏం జరిగింది? దయ పేరు సూర్య డైరీలోకి ఎందుకు వచ్చింది. దయ, సోకులపాలెం జనాలనే ఎందుకు టార్గెట్ చేశాడు? ఈ కథలో పోలీస్ కానిస్టేబుల్ చారులత పాత్ర ఏమిటి? ఇవన్నీ తెరపై చూడాలి.



## అశోక్ గల్లా హీరోగా సితార సినిమా

ఒక వైపు అగ్ర కథానాయకులతో భారీ చిత్రాలు చేస్తూనే, మరోవైపు యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ వైవిధ్యమైన చిత్రాలను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తాజాగా మరో కొత్త చిత్రాన్ని ప్రారంభించింది. అశోక్ గల్లా కథానాయకుడిగా ప్రొడక్షన్ నెం.27 చిత్రం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. పూజ కార్యక్రమాల అనంతరం నమ్రత ఘట్టమనేని ఫస్ట్ క్లాప్ ఇవ్వగా, పద్మ గల్లా, మంజుల స్వరూప్ తమ చేతుల మీదుగా స్క్రిప్ట్‌ని చిత్ర బృందానికి అందజేశారు. చిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటూ చిత్ర బృందానికి అతిథులు శుభాకాంక్షలు తెలిపారు. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందుతోన్న ఈ చిత్రంలో అశోక్ గల్లాతో పాటు 'మ్యాడ్' ఫేమ్ శ్రీ గౌరీ ప్రియ9 , 'కోట బొమ్మాళి పి.ఎస్' ఫేమ్ రాహుల్ విజయ్ శివాత్మిక ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. అమెరికా నేపథ్యంలో తెరకెక్కనున్న ఈ చిత్రానికి యువ దర్శకుడు ఉద్భవ్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. సెప్టెంబర్ నెలాఖరు నుంచి చిత్ర బృందం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనుంది. కడుపుబ్బా నవ్వించే హాస్యంతో పాటు, హృదయాన్ని హత్తుకునే డ్రామా ఉంటుందని.. ఈ చిత్రం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని నిర్మాతలు తెలిపారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భరద్వాజ్ ఆర్ కెమెరా బాధ్యతలు నిర్వహించనున్నారు. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.



## మంచు విష్ణుకి 'శివయ్యా' అంటూ కౌంటర్ ఇచ్చిన ప్రకాశ్ రాజ్

దిగ్గజ నటుడు ప్రకాశ్ రాజ్ మంచు విష్ణుకి గట్టి కౌంటర్ ఇచ్చాడు. తిరుమల లడ్డూ వివాదంలో పవన్ కళ్యాణ్‌ను సపోర్ట్ చేసిన విష్ణుకి శివయ్య అంటూ దిమ్మదిరిగే కౌంటర్ ఇచ్చాడు. తిరుమల లడ్డూ వివాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు నూనెలు వినియోగించడం అనేది భక్తుల మనోభావాలను దెబ్బతీశాయని.. ఆలయాల్లో జరిగే అంశాల పర్యవేక్షణకు జాతీయస్థాయిలో సనాతన ధర్మరక్షణ బోర్డు ఏర్పాటు చేయాల్సిన సమయం వచ్చిందని పవన్ అభిప్రాయపడ్డారు. అయితే ఈ వ్యాఖ్యలపై ప్రకాశ్ రాజ్ కూడా ఎక్స్ వేదికగా పవన్‌కు గట్టి కౌంటర్ ఇచ్చాడు. డియర్ పవన్ కళ్యాణ్ గారు. తిరుమల లడ్డూ వివాదం ప్రస్తుతం మీరు డిప్యూటీ సీఎంగా ఉన్న రాష్ట్రంలోనే జరిగింది. దయచేసి దీనిపై విచారణ జరపండి. తప్పు చేసిన వాళ్ళు ఎవరో కనిపెట్టి వాళ్ళని కఠినంగా శిక్షించండి. అది వదిలేసి మీరు ప్రజల్లో భయం పెంచుతూ దీన్ని జాతీయ స్థాయి సమస్యగా చూపించడానికి ఎందుకు ప్రయత్నిస్తున్నారు. మన దేశంలో ఇప్పటికే సరిపడా మతపరమైన ఉద్రిక్తతలు ఉన్నాయి (సెంట్రల్ గవర్నమెంట్ నడుపుతున్న మీ మిత్రుల వల్ల) అందుకే ఇలాంటివి మానుకోండి." అంటూ ప్రకాశ్ రాజ్ రాసుకోచ్చాడు. అయితే ఈ పోస్ట్‌పై మా అసోసియేషన్ ప్రెసిడెంట్, నటుడు మంచు విష్ణు ఎక్స్‌లో స్పందిస్తూ.. డియర్ పవన్ ప్రకాశ్ రాజ్ గారు. దయచేసి సైలెంట్‌గా ఉండండి. తిరుమల లడ్డూ కేవలం ప్రసాదం మాత్రమే కాదు, నాలాంటి లక్షలాది మంది హిందువుల విశ్వాసానికి ప్రతీక. అటువంటి పవిత్రమైన సంప్రదాయాల పరిరక్షణకు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు సరిగ్గానే పిలుపునిచ్చారు. మీరు దాని వద్ద ఉన్నప్పుడు, అసలు మతపరమైన రంగు ఎక్కడ జోడించబడుతుందో ఆలోచించండి. మీ హద్దులో మీరు ఉండండి అంటూ మంచు విష్ణు రాసుకోచ్చాడు. తాజాగా దీనికి ప్రకాశ్ రాజ్ స్పందిస్తూ.. ఒకే శివయ్యా .. నాకు నేను మాట్లాడే విషయాలపై అవగాహన ఉంది. మీకు మీ అభిప్రాయం ఉంది అంటూ కామెడీ ఎమోజీలను జత చేశాడు. మంచు విష్ణు నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. ఈ సినిమాలోని టీజర్‌లో మంచు విష్ణు శివయ్యా అంటూ ఒక డైలాగ్ చెప్పిన విషయం తెలిసిందే. ఆ డైలాగ్ వలన మంచు విష్ణు సోషల్ మీడియాలో తెగ ట్రోల్ అవుతున్నాడు. తాజాగా ఇదే డైలాగ్‌ను రిపీట్ చేశాడు ప్రకాశ్ రాజ్.




## దీపావళికి ముస్తాబవుతున్న షణ్ముఖ

తెలుగులో మంచి కంటెంట్‌తో వచ్చిన డివోషనల్ థ్రిల్లర్‌కు మంచి ఆదరణ వుంటుందన్న విషయం తెలిసిందే. అయితే తెలుగులోనే కాకుండా ఆసక్తిని కలిగించే నేపథ్యంతో రూపొందే డివోషనల్ చిత్రాలకు అన్ని భాషల్లో మంచి ఆదరణ వుంటుంది. ఇప్పుడు ఆ జాబితాలో చేరడానికి రెడీ అవుతున్న మరో పాన్ ఇండియా సూపర్ డివోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్ 'షణ్ముఖ'. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని దీపావళి కానుకగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించి ఓ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ పోస్టర్ అందరిలోనూ ఉత్కంఠను ఆసక్తిని రేపుతుంది. ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా ఆది నటిస్తున్న విషయం తెలిసిందే. పోస్టర్ చూసిన అందరిలోనూ పాజిటివ్ వైబ్ కనిపిస్తుంది. ఈ సందర్భంగా దర్శకుడు మట్లాడుతూ.. ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ ఇది. విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. డివోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రతి పాత్ర హైలైట్‌గా వుంటుంది. అన్ని భాషల్లో ఒకేసారి విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం. ఈ దీపావళి సీజన్‌లో ఫ్యామిలీ చూడదగ్గ డివోషనల్ థ్రిల్లర్ ఇది. కేజీఎఫ్, సలార్ చిత్రాలకు తన సంగీతంతో ప్రాణం పోసిన రవి బసూర్ ఈ చిత్రానికి స్టనింగ్ మ్యూజిక్‌ను అందిస్తున్నారు. ప్రస్తుతం అత్యున్నత సాంకేతిక నిపుణులతో నిర్మాణనంతర పనులు మొదలుకానున్నాయి. విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఓ వండర్‌ఫుల్ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకరావడానికి ప్రయత్నిస్తున్నాం. తప్పకుండా ఈ చిత్రం ఆది కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోతుంది అన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com